
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 13 ఫిబ్రవరి 2026 | 13 పేజీలు




# రామగుండం మేయర్ పీఠం 'హస్త'గతం అయ్యేనా..!

- కొన్నిచోట్ల కారు జోరు, కమలం వికాసం
- నేడే కౌంటింగ్




**సూర్య-గోదావరిఖని:**
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పదవి ఎవరి ఖాతాలో పడుతుంది అన్న ఉత్కంఠ రోజురోజుకీ పెరుగుతోంది. కౌంటింగ్ దశకు చేరుకున్న నేపథ్యంలో ప్రధాన పార్టీల మధ్య పోటీ హోరాహోరీగా మారింది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ప్రత్యర్థులకు బలంగా పోటీ ఇవ్వగా, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల అభ్యర్థులు కూడా గెలుపు ధీమాతో ఉన్నారు. ఈ సారి మేయర్ 'హస్త'గతం అంత సులువుగా కనిపించడం లేదు. ఎందుకంటే ప్రచారంకు చివరి రెండు రోజుల్లోనే ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి ఒక్కసారిగా గ్రాఫ్ పెరిగింది. అధిక చోట్ల బీఆర్ఎస్ అభ్యర్థుల విజయం ఖాయమైంది.



# మెజారిటీ స్థానాలు బీజేపీకే రాబోతున్నయ్

- కాంగ్రెస్ ప్రలోభాలకు తెరదీసింది
- దేశమంతా కరీంనగర్ వైపు చూస్తోంది
- కౌంటింగ్ వద్ద అప్రమత్తంగా ఉండండి
- చిన్న పొరపాటు చేసినా నష్టపోతాం జాగ్రత్త
- కార్పొరేటర్ అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లతో కేంద్ర మంత్రి సమావేశం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**
కరీంనగర్ కార్పొషన్ ఫలితాల్లో మెజారిటీ స్థానాలు బీజేపీ కైవసం చేసుకోబోతుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. యావత్ దేశమంతా కరీంనగర్ ఫలితాల వైపు చూస్తోందన్నారు. బీజేపీకి అనుకూల ఫలితాలు రాబోతున్నాయని, కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుని చరిత్ర

## సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

- మాతా శిశు కేంద్రంలో మరిన్ని పడకలు
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి** (వివరాలు లోపలి పేజీల్లో)

## అందరి దృష్టి ఆ-ఐదు-వార్డుల ఫలితాలపైనే......

- ప్రత్యేక కారణాలతో ఐదు వార్డులపై ప్రజల దృష్టి

**సూర్య జమ్మికుంట** (వివరాలు లోపలి పేజీల్లో)

## మహిళా,యువ చైతన్యం "ఓటు"తో మార్పు తెచ్చేనా.!

- మున్సిపల్ ఎన్నికల్లో నోటుతో అధికారం వచ్చేనా?
- నేడే మున్సిపల్ పోలింగ్ ఫలితాలు, అభ్యర్థుల్లో కలవరం

**సూర్య రాయికల్** (వివరాలు లోపలి పేజీల్లో)

# కౌంటింగ్‌కు సర్వం సిద్ధం...

## - నేడు అభ్యర్థుల భవితవ్యం తేలనుంది

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పురపాలక సంఘం ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల భవితవ్యం నేడు తేలనుంది. ఓట్ల లెక్కింపుకు సంబంధించి ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పట్టణంలోని ఎస్-ఎస్ఆర్ డిగ్రీ కళాశాల భవనంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లో బ్యాలెట్ బాక్సులను (మిగతా 2లో)



# బాల సదన్‌లో ఫుడ్ పాయిజన్ కలకలం

## - 32 మంది చిన్నారులకు అస్వస్థత

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**
పెద్దపల్లి పట్టణంలోని బాల సదన్‌లో బుధవారం రాత్రి భోజనం చేసిన కొద్ది సేపటికే చిన్నారుల్లో కొందరికి వాంతులు ప్రారంభమవడంతో ఆశ్రమం అంతా కలకలం రేగింది. ఏమి జరుగుతుందో అర్థం కాక చిన్నారులు (మిగతా 2లో)



# రామగుండం మేయర్ పీఠం 'హస్త'గతం అయ్యేనా..!

**సూర్య-గోదావరిఖని:**

తక్కువలో తక్కువగా అతి కష్టం మీద కాంగ్రెస్ బయట పడుతుందని సమీకరణలు చెపుతున్నప్పటికీ బీఆర్ఎస్ పార్టీకి అంతగా ఆదరణ పెరగడం వెనుక కారణం ఏమై ఉంటుంది..? టికెట్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ స్వయం కృపరాదం చేసిందా..? అతి నమ్మకమే కొంప ముంచిందా? సింగరేణిలోని గుర్తింపు, ప్రాతినిథ్య సంఘాల వైఫల్యాలే ఫలితాలపై ప్రభావం చూపిందా..? ఎందుకంటే కోల్ బెల్ట్ ప్రాంతంలో సింగరేణి కార్మికుల ఓట్లే కీలకం కానుండగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి వెళ్లినంతగా సింగరేణి కార్మికులను ప్రసన్నం చేసుకోలేక పోయిందనే చెప్పుకోవచ్చు. అదే మొదటికి ముప్పు తెచ్చేలా ఇప్పుడు కనిపిస్తోంది. దీంతో కాంగ్రెస్ నేతలు ఆత్మపరిశీలనలో పడ్డారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ అభివృద్ధి దిశగా కంకనం కట్టుకున్నా... ప్రజల్లో ఆశించినంతగా ఆదరణ రాకపోవడం, కొన్ని చోట్ల బీఆర్ఎస్ పార్టీకి వార్ వన్ సైడం జరగడంతో అధికార పార్టీకి నష్టం తెచ్చిపెడుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఏదిఏమైనా సింహం గుర్తు అభ్యర్థులు, స్వతంత్రుల మద్దతు ఎవరు కూడగట్టుకుంటే వారే మేయర్ పీఠం దక్కించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. బిజెపి సైతం దాదాపు పది స్థానాలను కైవసం చేసుకునే అవకాశాలు లేకపోలేదు. రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని 60 డివిజన్ ల వారీగా పరిశీలిస్తే 1వ డివిజన్ ఏకగ్రీవం అయిన విషయం తెలిసిందే. ఇక మిగిలిన 59 డివిజన్ లకు జరిగిన ఎన్నికల్లో 68.82 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 1,79,624 ఓట్లకు గానూ 1,23,616 ఓట్లు పోలయ్యాయి. 2వ డివిజన్లో కాంగ్రెస్ అభ్యర్థి వెంగల బాపు లీడింగ్లో ఉండగా 3వ వ డివిజన్ లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్ బి) సింహం గుర్తు నుంచి పోటీ చేసిన వడ్లూరి రవి విజయాన్ని సొంతం చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. 4వ డివిజన్ లో ఏఐఎఫ్ బి, కాంగ్రెస్ అభ్యర్థుల మధ్య పోటీ ఉంది. 5వ డివిజన్లో ఏఐఎఫ్ బి అభ్యర్థి, కాంగ్రెస్ రెబల్ దాతు శ్రీనివాస్ గెలిచే అవకాశాలు ఉన్నాయి. 6వ డివిజన్ లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకు దగ్గరలో ఉండగా, 7 వ డివిజన్ లో కాంగ్రెస్ అభ్యర్థి వేగోలపు రమాదేవి గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉండగా, 8 వ డివిజన్ లో కాంగ్రెస్ కు సింహంకు మధ్య పోటీ ఉంది. 9 డివిజన్ లో బిజెపి, బీఆర్ఎస్ మధ్య పోటీ ఉండగా, 10వ డివిజన్ లో బీఆర్ఎస్ అభ్యర్థి అడ్డాల గట్టయ్య తక్కువ మెజారిటీతో బయటపడే అవకాశాలు ఉన్నాయి. 11వ డివిజన్ లో బిజెపి, కాంగ్రెస్, ఏఐఎఫ్ బి అభ్యర్థుల మధ్య గట్టి పోటీ ఉండగా, 12వ డివిజన్ లో బీఆర్ఎస్ అభ్యర్థి బొడ్డు రవీందర్ గెలిచే అవకాశాలు ఉన్నాయి.13వ డివిజన్ లో కాంగ్రెస్ అభ్యర్థి లీడింగ్ లో ఉండగా, 14 నుంచి 20 డివిజన్ లు యైటింక్లయిన్ కాలనీ పరిధిలో ఉండగా, అక్కడ మూడు చోట్ల కాంగ్రెస్ గెలిచే ఛాన్స్ ఉండగా, మరో 4 చోట్ల బీఆర్ఎస్ అభ్యర్థుల నుంచి గట్టి పోటీ ఉంది. ఇక 21వ డివిజన్ లో ఏఐఎఫ్ బి అభ్యర్థి పేరు వినబడుతుండగా, 22వ లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయంగా తెలుస్తోంది. 23వ డివిజన్ లో స్వతంత్ర అభ్యర్థి మోహన్ గౌడ్, బీజేపీ అభ్యర్థి లావణ్య మధ్య గట్టి పోటీ ఉండగా, 24వ డివిజన్ లో స్వతంత్ర అభ్యర్థి, కాంగ్రెస్ రెబల్ కొలిపాక సుజాత సానుభూతి ఓట్లతో బయటపడే అవకాశముంది. 25, 26, 27, 28 డివిజన్ లలో కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థుల మధ్య బలమైన పోటీ ఉండగా, 29వ డివిజన్ లో కమలం వికసించే అవకాశాలు కనిపిస్తున్నాయి. 30, 31వ డివిజన్ లలో కాంగ్రెస్ అభ్యర్థులు బయటపడే అవకాశం ఉండగా, 32వ డివిజన్ లో స్వతంత్ర, కాంగ్రెస్ అభ్యర్థి మధ్య ఉండగా 33, 34 డివిజన్ లలో బీజేపీ, కాంగ్రెస్ మధ్య, 35వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి పేరు ఎక్కువగా వినబడుతోంది. 36, 37 డివిజన్ లలో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య గట్టి పోటీ ఉండగా, 38, 39, 40 డివిజన్ లు కాంగ్రెస్ ఖాతాలో పడనున్నాయి. 41 వ డివిజన్ లో మాజీ మేయర్ అనిల్ కుమార్ పోటీ చేయగా సిపిఐ అభ్యర్థి సూర్య గట్టి పోటీ ఇచ్చాడు. 42వ డివిజన్ లో కాంగ్రెస్ అభ్యర్థి పాతపల్లి కావ్య తక్కువ ఓట్లతో గెలుస్తుండగా, 43వ డివిజన్ బీఆర్ఎస్ అభ్యర్థి, మాజీ సింగరేణి జీఎం కలువల నారాయణ, ఏఐఎఫ్ బి అభ్యర్థి మద్దెల దినేశ్ మధ్య పోటీ ఉంది. 44వ డివిజన్ లో ఏఐఎఫ్ బి అభ్యర్థి గెలుస్తుండగా, 45 వ డివిజన్ బీఆర్ఎస్ అభ్యర్థి దొమ్మటి వాసు, 46వ డివిజన్ లో కాంగ్రెస్ అభ్యర్థి, మేయర్ పిఠాన్ని అధిరోహించనున్న మహంకాళి స్వామి భారీ మెజారిటీతో గెలిచే అవకాశాలు ఉన్నాయి. 47వ డివిజన్ లో కాంగ్రెస్ అభ్యర్థికి బీఆర్ఎస్ అభ్యర్థి గట్టి పోటీ ఇస్తుండగా, 48వ డివిజన్ లో కాంగ్రెస్ అభ్యర్థి నిర్మలాదేవి గెలుస్తుండగా, 49వ డివిజన్ లో కాంగ్రెస్ అభ్యర్థి సాగి సంతోష్ రావు కు కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి నగునూరి రాజు గట్టి పోటీ ఇవ్వగా ఇక్కడ గెలుపు పై స్పష్టత రావడం లేదు. 50 వ డివిజన్ లో కాంగ్రెస్ అభ్యర్థి దూళికట్ట సతీష్, 51 వ డివిజన్ లో కాంగ్రెస్ అభ్యర్థి గనుముక్కుల మహాలక్ష్మి-తిరుపతి అతి తక్కువ ఓట్లతో గెలిచే అవకాశాలు ఉన్నాయి. 52వ డివిజన్ లో బిజెపి అభ్యర్థి రాజేష్ కుమార్ శర్మ, ఏఐఎఫ్ బి అభ్యర్థి నాగరాజు మధ్య తారస్థాయిలో పోటీ జరిగింది. ఇక్కడ గెలుపు ఎవరిది అనేది నగర ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 53వ డివిజన్ లో కాంగ్రెస్ అభ్యర్థి గట్ల రమేష్, బీఆర్ఎస్ అభ్యర్థి కిషన్ మధ్య గట్టి పోటీ ఉండగా, 54 లో కాంగ్రెస్ అభ్యర్థి ముస్తఫా, బీఆర్ఎస్ అభ్యర్థి సింగరేణి కార్మికుడు సత్యం మధ్య పోటీ ఉండగా, 55వ డివిజన్ లో బీఆర్ఎస్ అభ్యర్థి లీడింగ్ లో ఉండగా, కాంగ్రెస్ అభ్యర్థి రెండవ స్థానంలో ఉన్నారు. 56 వ ద్విముఖ పోటీ ఉండగా, 57వ డివిజన్ లో స్వతంత్ర అభ్యర్థి గుండు రాజు కాంగ్రెస్ అభ్యర్థి ఎల్లయ్య పై గెలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. 58వ డివిజన్ లో బీఆర్ఎస్ అభ్యర్థి మేకల సమ్మయ్య లీడింగ్ లో ఉండగా, 59 లో బీఆర్ఎస్ అభ్యర్థి నూతి తిరుపతి లీడింగ్ లో ఉండగా రెండవ స్థానంలో ఏఐఎఫ్ బి అభ్యర్థి తిరుపతి గౌడ్ ఉన్నారు. 60వ డివిజన్ లో కాంగ్రెస్ అభ్యర్థి స్వప్న ఆనంద్ గెలిచే అవకాశాలు ఉన్నప్పటికీ, బిజెపి అభ్యర్థి శ్రావణి గట్టి పోటీ ఇచ్చింది. ఏది ఏమైనా శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకల్లా అభ్యర్థుల భవితవ్యం తేలిపోనుంది. ఈరోజు ఎలా గడుస్తుందో అన్న గుబులు ప్రతి అభ్యర్థిలో నెలకొంది. ఫలితాల రోజు రాజకీయ సమీకరణాలు మారే అవకాశాలు ఉండటంతో చివరి నిమిషం వరకూ ఉత్కంఠ కొనసాగనుంది.

# మహాశివరాత్రి జాతరకు ఘన ఏర్పాట్లు

### - 2-3 లక్షల భక్తుల రాక అంచనా - 1.96 కోట్లతో

### - భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు - ఏర్పాట్లలో అధికారుల నిమగ్నం

**సూర్య, వేములవాడ:**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో జరగబోయే మహాశివరాత్రి జాతరను ఘనంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. మూడు రోజుల పాటు సుమారు 2 లక్షల నుండి 3 లక్షల వరకు భక్తులు విచ్చేస్తారని అంచనా వేశారు. 2 లక్షల నుండి 2.5 లక్షల వరకు లడ్డు ప్రసాదాలు సిద్ధం చేస్తున్నారు. 3 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో టెంట్లు ఏర్పాటు చేస్తున్నారు.రాజన్న జల ప్రసాదం 6 ప్రధాన కేంద్రాలు, 30 ప్రాంతాలలో అందుబాటులో ఉండనున్నాయి. ట్రాలీ ఆటోల ద్వారా నీటి సరఫరా, జల్లు స్నానాలు 440 షవర్స్ ఏర్పాటు చేయనున్నారు.కళ్యాణకట్ట పక్కన ప్రత్యేక పార్కింగ్, సెక్టార్లలో ఓపెన్ ప్లేస్ పార్కింగ్, ప్రధాన పార్కింగ్ ప్రాంతాలు సాయి రక్ష, ఐబీపీ గోదాం, బాలనగర్, ఏక్ట్ తదితర ప్రాంతాల్లో అందుబాటులో ఉండనున్నాయి. దాతల సహకారంతో లక్ష వరకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ, ఫిబ్రవరి 14, 15 తేదీలలో ఉదయం 7 గంటల నుండి నిరంతరాయంగా అల్పాహారం (టిఫిన్లు), శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం ఎగ్జిట్ వద్ద ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేయనున్నారు. ఫిబ్రవరి 15 ఉదయం 8 గంటలకు తెలంగాణ ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాల సమర్పించను న్నారు.ఫిబ్రవరి 14 సాయంత్రం 7 గంటలకు మంత్రివర్యులు (బీసీ వెల్ఫేర్, ట్రాన్స్‌పోర్ట్) సమర్పణ చేయను న్నారు. అన్ని ఆలయాలకు ప్రత్యేక విద్యుత్ అలంకరణ, మెయిన్ టెంపుల్, అనుబంధ ఆలయాలకు ప్రత్యేక పుష్పాలంకరణ, దేవ స్థాన పరిసర ప్రాంతాలలో 7 మై ఐ హెల్ప్ యూ కేంద్రాలు .ఉండనున్నాయి.అన్ని శాఖల సమన్వయంతో ఎల్ఈడి స్క్రీన్ల ద్వారా శివరాత్రి పర్యవేక్షణ చేపట్టనున్నారు.ఉద్యోగులకు భోజనం, వసతి ఏర్పాటు, ఫిబ్రవరి 14 నుండి 16 వరకు శివార్చన స్టేజ్‌పై ప్రత్యేక కార్యక్రమాలు, రాజన్న భక్తుల కోసం ప్రత్యేక వాట్సాప్ సేవలు అందు బాటులో ఉన్నాయి.8736936969 నంబర్‌కు "హై ' అని మెసేజ్ చేయడం ద్వారా ఆలయ సేవల వివరాలు పొందవచ్చనీ ఈవో రమాదేవి పేర్కొన్నారు.







## మెజారిటీ స్థానాలు బీజేపీకే రాబోతున్నయ్

(మొదటి పేజి తరువాయి)

ప్రుష్టించబోతున్నామని చెప్పారు. గురువారం కరీంనగర్ లోని రాజశ్రీ గార్డెన్ లో బీజేపీ కార్పోరేటర్ అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లతో బండి సంజయ్ కుమార్ సమావేశమయ్యారు. బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, పార్టీ సీనియర్ నేతలు వాసాల రమేశ్, సాయిని మల్లేశం, గుజ్జ శ్రీను తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ "కరీంనగర్ లో బీజేపీకి మెజారిటీ స్థానాలు రాబోతుండటం తో అధికార కాంగ్రెస్ పార్టీలో కలవరం మొదలైంది. ప్రలోభాలకు గురిచేసి బీజేపీ కార్పొరేటర్లను గుంజాలని చూస్తోంది. అప్పుడే కాంగ్రెస్ నేతలు ఫోన్లు చేస్తూ ప్రలోభాల స్కెచ్ కు తెరదీశారు. జాగ్రత్తగా ఉండండి."అని సూచించారు. పార్టీని మోసం చేస్తే కన్నతల్లిని మోసం చేసినట్లేనని చెప్పిన బండి సంజయ్ "అధికార పార్టీ ఆశలకు లోబడి ఎవరైనా కాంగ్రెస్ లోకి వెళితే తీవ్రమైన పరిణామాలుంటాయి. కార్యకర్తల ఆవేశాన్ని తట్టుకోవడం అసాధ్యం"అని హెచ్చరించారు. ఫలితాల సందర్భంగా కౌంటింగ్ కేంద్రం వద్ద అభ్యర్థుల తరపున ఏజెంట్లు ఏం చేయాలనే అంశంపై మాజీ మేయర్ సునీల్ రావు వివరించారు. కౌంటింగ్ ఏజెంట్ల దృష్టి అంతా బ్యాలెట్ పేపర్ మీదే ఉండాలని చెప్పారు. చర్చల పేరుతో, గొడవల పేరుతో దృష్టి మళ్లించేందుకు ప్రత్యర్థులు ప్లాన్ చేసే అవకాశముందని, వాటికి తావివ్వకుండా బ్యాలెట్ పైనే దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా కౌంటింగ్ కేంద్రంలో ఎవ్వరితోనూ గొడవ పడొద్దని, ఏదైనా అభ్యంతరం ఉంటే రాతపూర్వకంగా రాసి ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేయాలని చెప్పారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్క సీటు పార్టీకి అత్యంత ముఖ్యమనే విషయాన్ని గుర్తుంచుకుని ప్రతి క్షణం జాగ్రత్తగా ఉండాలని సూచించారు.అనంతరం కార్పొరేటర్ అభ్యర్థులంతా బండి సంజయ్ కు ధన్యవాదాలు తెలిపారు "ఈ ఎన్నికల్లో మాకు టిక్కెట్లు ఇవ్వడమే కాకుండా మా గెలుపు కోసం మీరు పడ్డ కష్టాన్ని మరువలేం. ఈ ఎన్నికల్లో మీ కష్టం.. మీరందించిన సాయం... మీరందించిన సహకారం ఎనలేనిది." అని బండి సంజయ్ కు ధన్యవాదాలు చెప్పారు. ఎన్నికల్లో గెలిస్తే కరీంనగర్ నుండి కొండగట్టుకు పాదయాత్రగా వెళ్లి హనుమాన్ ను దర్శించుకుంటే బాగుంటుందని సూచన రాగా సమావేశానికి హాజరైన కార్పొరేటర్ అభ్యర్థులంతా అందరం కలిసే పాదయాత్రగా వెళ్లి హనుమాన్ ను దర్శించుకుందామని చేతులెత్తి సమ్మతిని తెలియజేశారు.

## కౌంటింగ్‌కు సర్వం సిద్ధం...

(మొదటి పేజి తరువాయి)



కట్టుదిట్టమైన భద్రత మధ్య భద్రపరిచారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియను ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు.కౌంటింగ్ కోసం ప్రత్యేకంగా ఒక విశాలమైన హాలును సిద్ధం చేసి టేబుళ్లను ఏర్పాటు చేశారు. ప్రతి టేబుల్‌కు కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లను నియమించారు. కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు అవసరమైన మార్గదర్శకాలను సిబ్బందికి ఇప్పటికే అందించారు.అధికారుల అంచనా ప్రకారం మొదటి రౌండ్‌లోనే ఫలితాలు వెలువడే అవకాశం ఉంది. కౌంటింగ్ కేంద్రంలో అభ్యర్థులు, వారి ప్రతినిధులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించనున్నారు.

కౌంటింగ్ అనంతరం విజేతల జాబితాను అధికారికంగా ప్రకటించనున్నారు. తదనంతరం పురపాలక సంఘం చైర్మన్ ఎన్నికను ఈ నెల 16న నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా పూర్తవుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## బాల సదన్‌లో ఫుడ్ పాయిజన్ కలకలం

(మొదటి పేజి తరువాయి)

భయాందోళనకు గుర య్యారు. 32 మంది చిన్నారులు అస్వస్థతకు గురికాగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. ఘటన విషయం తెలుసుకున్న తల్లిదం డ్రులు ఆసుపత్రికి చేరుకుని ఆందోళన వ్యక్తం చేశారు. వైద్యుల భరోసాతో, పిల్లల పరిస్థితి క్షేమంగా ఉండటంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. 28 మంది చిన్నారులు స్వల్ప అస్వస్థతతో బయటపడగా నలుగురు విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.ఈ ఘటనపై డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రీరామ్ వెంటనే స్పందించి విచారణ ప్రారంభించారు. బాల సదన్‌లో అందించిన ఆహారం నాణ్యత, నిల్వ విధానం, వంటశాల పరిశుభ్రత, సరఫరా వ్యవస్థపై సమగ్రంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 13 ఫిబ్రవరి 2026



# మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోనున్న బిఆర్ఎస్

**సూర్య సిరిసిల్ల టౌన్**




అధికార పార్టీ ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన, ప్రజలను ఎంత ఇబ్బందుల పాలు చేసినప్పటికీ ఈ మున్సిపల్ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితికి పట్టం కట్టబోతున్నారని,సిరిసిల్ల మున్సిపాలిటీపై బిఆర్ఎస్ జండా ఎగరడం ఖాయమైపోయిందని భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య,పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ప్రత్యేక చొరవచూపి అభ్యర్థుల ఎంపిక నుండి మొదలుకొని గెలుపు దిశగా అన్ని చర్యలు తీసుకున్న తీరును ప్రశంసిస్తూ,రానున్న మున్సిపల్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు బిఆర్ఎస్ కైవసం చేసుకుని మున్సిపాలిటీపై జెండా ఎగరడం ఖాయమైందని అన్నారు. అధికార పార్టీ ఎన్ని ఇబ్బందులకు గురి చేసినప్పటికీ ప్రజలు బిఆర్ ఎస్ వైపే మొగ్గు చూపారని ఈ ఎన్నికలతో రుజువైందని అన్నారు. ఎన్నికలకు సహకరించిన బిఆర్ఎస్ కార్యకర్తలకు, నాయకులకు,ప్రెస్ మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొండూరి రవీందర్, చీటి నరసింహారావు,గూడూరి ప్రవీణ్,మ్యాన రవి, ఎండి సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# 11/6 కాలువ అసంపూర్తి పనులను వెంటనే పూర్తి చేయాలంటూ బిజెపి డిమాండ్

## - మండల బిజెపి అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్

**సూర్య. ఇల్లంతకుంట**



11/6 కేనాల్ కాలువ అసంపూర్తి పనులను వెంటనే పూర్తి చేయాలని మండల బిజెపి అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ డిమాండ్ చేశా రు. గురువారం పెద్ద లింగాపూర్ గ్రామంలో 11/6 కాలువ అసంపూర్తి పనులను పూర్తి చేయాలని రైతులు చేపట్టి మూడవరోజుకు చేరుకోగా మద్దతుపలికారు. ఈ సందర్బంగా మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ బి ఆర్ ఏస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వశీ 11/6 కాలువ పనులను పూర్తి చేయడంలో విఫలమయ్యాయని విమర్శించారు. ఇల్లంతకుంట, తంగళ్ళపల్లి మండలల్లో పలు గ్రామాలకు చెందిన రైతులు గత సంవత్సరశీ 19 రోజులు దీక్ష చేశారని గుర్తు చేశారు. దీక్ష విరమింప చేయ డానికి ఇల్లంతకుంట తహసిల్దార్ ఎండి ఫారుక్ అసంపూర్తి పనులకు సంబంధించిన ప్రొసీడింగ్ నిధులు విడుదల అయ్యాయని, వారంలో పనులు ప్రారంభమవుతాయని అబద్ధం మాటలు నమ్మిన రైతులు దీక్ష విరమణ చేశారని, సంవత్సరం గడుస్తున్న ఎటువంటి కదిలికలేదన్నారు. అసంపూర్తి పనులు పూర్తయితే 10 వేల ఎకరాల భూమి సాగులోకి వస్తుందని తెలిపారు. కాలువ నీరు వస్తుందని నమ్మకంతో ప్రస్తుతం కూడా అనేకమంది రైతులు పంట సాగు చేశారని కొద్ది రోజుల్లో నీటి ఎద్దడి ప్రారంభం కాబోతుందని నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. పంటలు ఎండిపోకుండా తాత్కాలిక పంపింగ్ సిస్టంను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఒక 100 మీటర్లు తాత్కాలిక పంపింగ్ సిస్టం ప్రభుత్వ ఖర్చుతో ఏర్పాటు చేస్తే పంటలు ఎండిపోకుండా కాపాడిన వారవుతారని, కాలువ పనులు ఆగిపోవడం వలన నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించాలని, కాలువ పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు కరికె నవీన్, గాదె మధుసూదన్, పయ్యావుల బాలయ్య, పలుమారు రవి, కంటము రవి, రాజిరెడ్డి, ఎల్లం, శ్రీనివాస్, మల్లేశం నాయకులు దుద్దెడ రాజు, భారతీయ జనతా పార్టీ భూత్ అధ్యక్షులు కుడుముల శ్రీహరి, మారవేణి రాజు, తుమ్మలపల్లి కమలాకర్ రావు, దాసరి యాదగిరి, బర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సహాయం

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం మర్ధనపేట గ్రామానికి చెందిన గుమ్మడిదారి కీర్తన సిరిసిల్లలోని డిగ్రీ కాలేజీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగులేకపోవడంతో కాలేజీ పరీక్ష ఫీజులు చెల్లించలేక చదువు మానివేసే పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన ముంద్రాయి సతీష్ కుమార్ స్పందించి రూ. 10,500 ఆర్థిక సహాయం అందించారు.ముంద్రాయి విజయ్ చేతుల మీదుగా కీర్తనకు నగదు అందజేశారు.విద్యార్థినికి అండగా నిలిచిన సతీష్ కుమార్‌ను సర్పంచ్ దీపిక,ఉపసర్పంచ్ పునీత్,గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వంశీ,మాజీ ఉప సర్పంచ్ పర్శరాములు, నాయకులు ఐదరి శ్రీనివాస్,కలకోట రవి,గొట్టిపర్తి అంజయ్య, చంద్రారెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ వెంకటరెడ్డికి మాజీ ఎమ్మెల్యే పరమార్శ

**సూర్య.ఇల్లంతకుంట**

మండలంలోని వంతడుపుల మాజీ సర్పంచ్ కట్ట వెంకట్ రెడ్డి తల్లి కట్ట సూర్యమ్మ ఇటీవల మృతి చెందగా మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గురువారం పరామర్శించారు.ఆయన వెంట జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, సెస్ డైరెక్టర్ మల్లుగారి రవిందర్ రెడ్డి, ఉపసర్పంచ్‌ల ఫోరమ్ మాజీ మండల అధ్యక్షుడు ఎండి.సాదుల్,బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అన్నాడి నవీన్ రెడ్డి, నాయకులు లక్ష్మణ్, పండుగ భాస్కర్, రవిందర్, చంద్రారెడ్డి, రవిందర్ రెడ్డి, దూలం అంజన్న తదితరులు పాల్గొన్నారు.

# గాలిపల్లి హైస్కూల్ విద్యార్థినిలకు మార్షల్ ఆర్ట్సలో శిక్షణ

**సూర్య. ఇల్లంతకుంట**



మండలంలోని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న బాలికలకు మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణను గురువారం ప్రారంభించారు.గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా ఈ కార్యక్రమం ఇస్తున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు మేకల పావని తెలిపారు. బాలికలకు భవిష్యత్తులో ధైర్యంగా తిరగడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని దీనిని బాలికలు పూర్తిస్థాయిలో వినియోగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ ఎల్ దేవరాజ్,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పశువుల్లో గర్భకోశ వ్యాధి పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

## - గాలిపల్లి పశువైద్యాధికారిణి ఇందిరా

**సూర్య. ఇల్లంతకుంట**



రైతులు పశువుల గర్భకోశ వ్యాదుల పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అందుకే గ్రామాల్లో డిఎల్‌డిఏ ఆధ్వర్యంలో పశు వైద్య శిభిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు, అందులో భాగాంగానే గురువారం నర్సక్క పేట గ్రామంలో నిర్వహించినట్లు ఇల్లంతకుంట, గాలిపల్లి పశు వైద్యాధికారిణిలు డా. ఇందిరా, డా. పూర్ణ చంద్రికలు తెలిపారు.ఈ శిభిరంలో 50 పశువులను పరిశీలించి చికిత్స అందించినట్లు, అందుకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెంద్రం శంకరమ్మ, గోపాలమిత్ర సూపర్వైజర్లలు రాములు, రాంరెడ్డి గోపాలమిత్రలు రాజయ్య, రంజాన్, యేసు రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ అధికారులు, సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

**సూర్య రాజన్న సిరిసిల్ల**



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కౌంటింగ్ అధికారులు, సిబ్బంది ర్యాండమైజెషన్ ప్రక్రియ గురువారం పూర్తి చేశారు.జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రక్రియను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పూర్తి చేశారు.కార్యక్రమంలో డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, ఈడీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# స్తంభంపల్లి గ్రామంలో వ్యవసాయానికి సంబంధించి సామాజిక వనరుల మ్యాప్

**సూర్య బోయినపల్లి**



మండలంలోని స్తంభంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక అంశంపై సదస్సు జరిగింది. ప్రొపేషర్ జయశంకర్ వ్యవసాయ కళాశాల విద్యార్థిణిల కె.అనూషా నాయక్, తనజ్జా మహీన్, బి.సుష్మిత, జె.కావ్య ఆధ్వర్యంలో గ్రామ సమస్యల గుర్తింపు, పరిష్కారంపై ప్రదర్శన నిర్వహించారు. వ్యవసాయానికి సంబంధించిన సామాజిక వనరుల మ్యాప్, టైమ్ లైన్, బార్ చార్ట్, చపాతి పటం గీసి వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్, మాజి ఎంపీటీసీ అక్కనపల్లి ఉపేందర్, ఉప సర్పంచ్ చంద్రగిరి అశోక్, వార్డు సభ్యులు చంద్రగిరి వెంకటేష్, ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, గంధ్ర నర్సింగరావు, బుర్ర రాజయెల్లయ్య, పులి శేఖర్ పాఠశాల ఉపాద్యాయులు, అంగన్వాడీ, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేద మహిళలలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ

**సూర్య గంభీరావుపేట**



పేద మహిళలకు ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా గంభీరావుపేట మండలం నర్మాల, కోళ్ల మద్ది గ్రామాలలో అర్హులైన లబ్ధిదారులకు గురువారం ఉచితంగా గ్యాస్ స్టవ్ నిండు సిలిండర్ రెగ్యులేటర్ పైపు బాండ్లను ఆయా గ్రామాల సర్పంచులు రాజబోయిన అర్చన, ఏడబోయిన దిలీప్ పాలకవర్గంతో కలిసి బిజెపి నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి పేద మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్ అందించటం జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తొట్ల మల్లేష్ యాదవ్, నర్మాల ఉపసర్పంచ్ గొర్రె సుదర్శన్ నాయకులు ఎల్లం, రాజు దేవగౌడ్ రాజు రాజేష్ నాయిని దేవరాజ్ స్వామి ఆంజనేయులు దేవేందర్ మల్లేశం రంజిత్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అనంతారం సర్పంచ్‌కి గౌడ సంఘం సన్మానం

**సూర్య.ఇల్లంతకుంట**

మండలంలోని అనంతారం గ్రామ సర్పంచ్ గాఎన్నికైన వొల్లాల రజిత వెంకటేష్‌లను గ్రామ గౌడ సంఘ సభ్యులు గురువారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ ఆవరణలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.గౌడ కుల వార్డ్ సభ్యులు వొళ్ళాల లత, గోనెపల్లి లావణ్య లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ కులస్తులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

జగిత్యాల

శుక్రవారం 13 ఫిబ్రవరి 2026 4


# మహిళా,యువ చైతన్యం "ఓటు"తో మార్పు తెచ్చేనా.!

## - మున్సిపల్ ఎన్నికల్లో నోటుతో అధికారం వచ్చేనా?
## - నేడే మున్సిపల్ పోలింగ్ ఫలితాలు, అభ్యర్థుల్లో కలవరం

**సూర్య, రాయికల్**

మున్సిపల్ ఎన్నికల్లో పెద్ద ఎత్తున మహిళలు, యువకులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడంతో మున్సిపల్‌లో మహిళా యువ చైతన్యంతో అధికారం మార్పు జరిగేనా..లేక ఎన్నికల్లో ఓటర్లకు ఓటుకు అభ్యర్థులు "నోటు" ఇవ్వడంతో అధికారం ఆర్థిక బలంతో అభ్యర్థులు ఛేజిక్కిచ్చుకొనున్నారా అనే ఉత్కంఠ పట్టణాల్లో నెలకొంది.జగిత్యాల జిల్లా వ్యాప్తంగా జగిత్యాల, ధర్మపురి,కోరుట్ల,మెట్ పల్లి,రాయికల్ మున్సిపల్ పట్టణాల్లో మున్సిపల్ ఎన్నికల్లో మహిళలు యువత ఎక్కువగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీనికి తోడు వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న,చదువుకుంటున్న యువతి యువకులు ఎక్కువ మొత్తంలో తమ సొంత పట్టణాలకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం మున్సిపల్ కేంద్రాల్లో 231627 ఓట్లు పోలవగా దీనిలో అత్యధికంగా మహిళలు 119797 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.వీరితో పాటు



పురుషులు సైతం 111805మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.దాదాపు మహిళలకు సమానంగా పురుషుల సైతం తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో దీనిలో ఎక్కువ శాతం యువతీ యువకులు విద్యావంతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు కానీ అధికార పార్టీ కాంగ్రెస్ విపక్ష పార్టీలైన టిఆర్ఎస్ బిజెపిలో ఇండిపెండెంట్ అభ్యర్థులు సైతం తమ గెలుపే ధ్యేయంగా ఒక్కో అభ్యర్థి లక్షల రూపాయలు తమ వార్డుల్లో ఓటర్లకు ఖర్చు చేసి తమ భవితవ్యం కోసం వేచి చూస్తున్నారు. మహిళలు యువకులు పెద్ద మొత్తంలో చైతన్యం తోటి అత్యధికంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో అభ్యర్థులు ఎవరికి ఓటు వేశారో అని ఆందోళన పడుతున్నారు. నిస్వార్థంగా రాజకీయాలకు వచ్చిన నాయకులు కొందరైతే గతంలో పాలకులుగా పనిచేసి తమ భవితవ్యం కోసం ఎదురు చూస్తున్న నాయకులు మరికొందరు వీరందరూ ఎవరికి తీసుకోకుండా ఎక్కువ మొత్తం తమ ఆర్థిక బలంతో ఓటర్లను ప్రభావితం చేసినప్పటికీ అధికారం ఏ పార్టీ దక్కించుకుంటుందోనని ఆయా పట్టణ ప్రజలు ఉత్కంఠతో వేచి చూస్తున్నారు ఏది ఏమైనా యువకులు మహిళల చైతన్యం తోటి పట్టణాల్లో మార్పు వస్తుందా లేక తమ ఆర్థిక బలం తో అభ్యర్థులు ప్రభావితం చేసి అధికారాన్ని దక్కించుకుంటారా అని మేధావి వర్గం పట్టణ ప్రజలు వేచి చూస్తున్నారు. ఈసారి ఎన్నికల్లో సైతం అత్యధికంగా యువతీ యువకులు వార్డులలో అభ్యర్థులుగా పోటీలో నిలిచారు దానికి తోడు ఆర్థిక బలం,అంగ బలం ఉపయోగించారు. కానీ ఎవరి భవితయో ఏమిటో నేడు మున్సిపల్ ఫలితాలతో తేలనుంది.

# మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు సర్వం సిద్ధం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని 5 మున్సిపాలిటీల కౌంటింగ్ ప్రక్రియ కేంద్రాన్ని ఎస్.కె.ఎన్.ఆర్ డిగ్రి కళా శాలలో ఏర్పాటు చేయగా ఈ కేంద్రా న్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌తో కలిసి పరిశీలించారు. కౌంటింగ్ ఏర్పాట్లను, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచిం చారు. కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. కౌంటింగ్ టేబుళ్ల అమరికపై అధికారులతో చర్చించారు. సిబ్బందికి కేటాయించిన బాధ్యతలపై మార్గ దర్శకాలు ఇచ్చారు. ఎన్నికల నియమావళి కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. అభ్యర్థుల



ఏజెంట్లకు తగిన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలన్నారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ భద్రతను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించారు. ఈవీఎంల భద్రతా ప్రమాణాలను అధికారులు తనిఖీ చేశారు. మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేక గదిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.అత్యవసర సేవలకు ప్రత్యేక ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. కౌంటింగ్ రోజున సిబ్బంది సమయానికి హాజరుకావాలని సూచించారు.ఫలితాల ప్రకటనలో ఎలాంటి ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజాస్వామ్య ప్రక్రియను గౌరవించాలని అన్ని రాజకీయ పార్టీలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, స్పెషల్ ఆఫీసర్లు, నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపుకు 450 మంది పోలీస్‌లతో పటిష్ట బందోబస్తు

## - 163 బిఎన్ఎస్ఎస్ అమలు - విజయోత్సవ ర్యాలీలు పూర్తిగా నిషేధం
## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**

మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా 450 మంది పోలీస్‌లతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఓట్ల లెక్కింపు కేంద్రం ఎస్ కే ఎన్ ఆర్ డిగ్రీ కాలేజీ వద్ద ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఐఏఎస్‌తో కలిసి ఎస్పి పరిశీలించారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మూడంచెల భద్రత ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు చేస్తున్నామని తెలిపారు. శుక్రవారం ఉదయం 6 గంటల నుండి శనివారం ఉదయం 6 గంటల వరకు 163 బిఎన్ఎస్ఎస్ అమలులో ఉంటుందని తెలిపారు.ఈ సెక్షన్ అమలులో ఉన్నప్పుడు ధర్నాలు,రాస్తారోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం, సభలు, సమావేశాలు, విజయోత్సవ ర్యాలీలు పూర్తిగా నిషేధమని వాటిని నిర్వహించ కూడదని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఓట్ల లెక్కింపు కేంద్ర పరిసర ప్రాంతాలను డాగ్స్ స్క్వాడ్, బాంబు డిస్పోజల్ స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపునకు హాజరు అయే అభ్యర్థులు, ఏజెంట్లు, నిషేధిత వస్తువులు అగ్గిపెట్టెలు, లైటర్,ఇంక్ బాటల్స్, పేలుడు కారణం అయే ఎలాంటి వస్తువులను లెక్కింపు కేంద్రాల్లోకి తీసుకురాకూడదని తెలిపారు. తనిఖీలు చేసే సిబ్బందికి సహకరించాలని కోరారు. ఎలక్షన్ కమిషన్ ద్వారా జారీ చేయబడిన గుర్తింపు కార్డులు ఉన్న వారిని మాత్రమే లెక్కింపు కేంద్రంలోకి అనుమతి ఉంటుంది అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో డిఎస్పిలు రఘు చందర్, రాములు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్నారు.



# సార్వత్రిక సమ్మెకు పెన్షనర్ల సంఘీభావం

**సూర్య జగిత్యాల అర్బన్**




1వ సెప్టెంబర్ 2004 నుంచి ప్రవేశపెట్టిన సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ కేంద్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మెకు సంఘీభావం ప్రకటిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ పాత పెన్షన్ అమలు కోసం ఉద్యోగ, పెన్షనర్ల పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సి. హన్మంత్ రెడ్డి,కోశాధికారి గౌరి శెట్టి విశ్వనాతం,పూసాల అశోక్ రావు, వెల్మల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబు, నాయిని సంజీవ రావు,విఠల్, గంగాధర్ పబ్బా శివానందం, కరుణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల కోర్టుకు హాజరైన ఎమ్మార్పీఎస్ నేతలు

## - అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



మల్యాల పోలీస్ స్టేషన్‌లో నమోదై న పాత కేసు విచారణలో భాగంగా గురువారం ఎమ్మార్పీఎస్ నాయ కులు జగిత్యాల కోర్టుకు హాజరయ్యారు.గత 2022లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు మల్యాల ఎక్స్ రోడ్ వద్ద నిర్వహించిన రహదారి దిగ్బంధం కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు. ఈ నిరసనపై అప్పట్లో మల్యాల పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ విచారణ నిమిత్తం ఎమ్మార్పీఎస్ నాయకులు నక్క సతీష్, బొల్లె అనిల్‌లు కోర్టు ముందు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నేత నక్క సతీష్ మాదిగ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. దశాబ్దాల కాలంగా ఎమ్మార్పీఎస్ చేసిన అలుపెరుగని పోరాటాల వల్లే నేడు ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని స్పష్టం చేశారు. సామాజిక న్యాయం కోసం శాంతియుతంగా నిరసన తెలిపిన నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఎన్ని కేసులు పెట్టినా మాదిగల హక్కుల కోసం పోరాటం ఆపేది లేదని, న్యాయ స్థానంపై తమకు పూర్తి నమ్మకం ఉందని పేర్కొన్నారు.

# వైస్ చైర్మన్ పదవిని మాలలకు ఇవ్వాలి...

## - మాల సంఘాల జేఏసీ జనరల్ సెక్రెటరీ బిట్లుగు కార్తీక్

**సూర్య మెట్‌పల్లి**

మున్సిపల్ వైస్ చైర్మన్ పదవిని మాలలకు ఇవ్వాలని మెట్టుపల్లి మాల సంఘాల జేఏసీ నాయకులు జనరల్ సెక్రెటరీ బిట్లుగు కార్తీక్ కోరారు. ఆయన విలేకరులకు పత్రిక ప్రకటన విడుదల చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో 13,16,4 వార్డులు ఎస్సీలకు కేటాయించడం జరిగిందని ఆ వార్డులలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులు గెలుస్తారని మున్సిపల్ పాలకవర్గంలో మాల సామాజిక వర్గానికి వైస్ చైర్మన్ పదవిని ఇవ్వాలని అన్నారు. మున్సిపాలిటీని కొమిరెడ్డి రాములు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఏర్పాటు చేయడం జరిగిందని మున్సిపల్ ఏర్పాటు కొరకు మాల సంఘాలు ఆనాటి మెట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములుకు వినతి పత్రం సమర్పించారని మున్సిపాలిటీ ఏర్పాటులో మాల సంఘాలు ఎంతో కృషి చేశాయని అన్నారు. 5 వేల పైచీలుకు జనాభా ఉన్న మాలలకు అన్యాయం జరుగుతుందని. వైస్ చైర్మన్ పదవి ఇచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాల సంఘాల నాయకులు కారం నరేష్, గుమ్మడి విక్రమ్, కారం కిషోర్, బక్కూరి మధు, మూగల శేఖర్, కరికి చిన్న గంగారం, దొంగేరీ నరేష్, రాసమొల్ల సురేష్, కావలి బాలకిషన్, మేకల వెంకట్ మేకల రాజేష్, బూరం సంజీవ్, సురేష్, మేకల ఉపేందర్, భూరం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com




# రామగుండం కార్పొరేషన్‌తో పాటు మూడు మున్సిపాలిటీల్లో కట్టుదిట్టమైన భద్రత

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీల కౌంటింగ్ కోసం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి, అవసరమైన మౌలిక సదుపాయాలను సిద్ధం చేశారు.రామగుండం కార్పొరేషన్ ఓట్ల లెక్కింపును స్థానికంగా నిర్ణయించిన కౌంటింగ్ కేంద్రంలో నిర్వహించనున్నారు. మిగతా మూడు మున్సిపాలిటీలకు కూడా ఆయా పట్టణాల్లోనే ప్రత్యేక కౌంటింగ్ హాళ్లు ఏర్పాటు చేశారు. ప్రతి



టేబుల్‌కు ఒక సూపర్‌వైజర్, ఒక అసిస్టెంట్, ఒక మైక్రో అబ్జర్వర్‌ను నియమించారు. కౌంటింగ్ సిబ్బందికి ఇప్పటికే శిక్షణ పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు.ఓట్ల లెక్కింపులో పారదర్శకత కోసం అభ్యర్థుల ప్రతినిధులను కూడా అనుమతించనున్నారు. ప్రతి రౌండ్ పూర్తయ్యాక ఫలితాలను ప్రకటించి, అధికారిక రికార్డులో నమోదు చేయనున్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేపట్టారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో మూడు స్థాయిల భద్రత ఏర్పాటు చేశారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంచి, అనుమతి లేని వ్యక్తుల ప్రవేశాన్ని పూర్తిగా నిషేధించారు. సీసీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ కొనసాగనుంది.ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచి, సీసీ కెమెరాల నిఘాలో ఉంచినట్లు అధికారులు తెలిపారు. కౌంటింగ్ ప్రారంభానికి ముందు అభ్యర్థుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లను తెరవనున్నారు.

# సుల్తానాబాద్ మున్సిపల్‌పై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

**-ఎమ్మెల్యే విజయ రమణారావు**

**సూర్య - ఎలిగేడు**

సుల్తానాబాద్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ సరళిపై గురువారం పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణారావు సమీక్ష నిర్వహించారు. ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని తన నివాసంలో పార్టీ అభ్యర్థులు, ముఖ్య నాయకులతో సమావేశమై ఎన్నికల పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు.శుక్రవారం జరగనున్న ఓట్ల లెక్కింపు సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కార్యకర్తలకు పలు కీలక సూచనలు చేశారు. కౌంటింగ్ కేంద్రాల్లో అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఓటును జాగ్రత్తగా పరిశీలిస్తూ పార్టీ ప్రయోజనాలను కాపాడాలని దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు



మాట్లాడుతూ, సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని 15 వార్డులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని మున్సిపల్‌పై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. గత 20 రోజులుగా పార్టీ విజయం కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకులు, కార్యకర్తలు, ఇంచార్జులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాబోయే రోజుల్లో సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని మరింత శ్రద్ధతో పనిచేస్తామని, ప్రజల మన్ననలు పొందేలా కృషి కొనసాగిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినిపల్ ప్రకాష్ రావు, ఓదెల ఆలయ చైర్మన్ చికట్ల మొండన్న, ఉట్ల వరప్రసాద్, సాయిరి మహేందర్, డాక్టర్ రమేష్, వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కౌన్సిలర్ అభ్యర్థులు, సర్పంచులు, ఎన్నికల ఇంచార్జులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎలిగేడు లో వృథాగా పోతున్న తాగునీరు

**-తాగునీరు వృథా... పట్టించుకోని అధికారులు**

**సూర్య - ఎలిగేడు**

ఎలిగేడు మండల కేంద్రంలో మిషన్ భగీరథ తాగునీరు రోడ్లపై వృథాగా పారిపోతుండటం స్థానిక ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. మండల కేంద్రంలోని పలు ప్రాంతాల్లో పైపులైన్ లీకేజీల కారణంగా శుద్ధి చేసిన తాగునీరు నిరంతరం రహదారులపై పారిపోతుండగా, దీనిని పట్టించుకునే అధికారులు కనిపించడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రతిరోజూ గంటల తరబడి నీరు వృథా అవుతుండటంతో రహదారులపై చెరువుల్లా నీరు నిల్వ ఉండి రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. అంతేకాకుండా,



రోడ్లు దెబ్బతినే ప్రమాదం కూడా ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు వేసవి సమీపిస్తుండగా తాగునీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్న నేపథ్యంలో ఇలా విలువైన తాగునీరు వృథా కావడం బాధాకరమని వారు అంటున్నారు.మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి శుద్ధి చేసిన తాగునీరు అందించాలనే ప్రభుత్వ లక్ష్యం ఉన్నప్పటికీ, పైపులైన్‌లలో లీకేజీలు వెంటనే గుర్తించి మరమ్మతులు చేయకపోవడం వల్ల ప్రజా ధనం మరియు సహజ వనరులు వృథా అవుతున్నాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.సంబంధిత శాఖ అధికారులు తక్షణమే స్పందించి లీకేజీలను సరిచేసి తాగునీటి వృథాను నివారించాలని, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా పర్యవేక్షణ పెంచాలని స్థానికులు కోరుతున్నారు.

# కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఏసీపీ కృష్ణ

**సూర్య - సుల్తానాబాద్**

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన సుల్తానాబాద్ మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని గురువారం పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. కౌంటింగ్ ఏర్పాట్ల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు , సిబ్బందికి విధుల గురించి వివరించారు. లెక్కింపు ప్రక్రియ సజావుగా ప్రశాంతంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. ఏసీపీ వెంట పెద్దపల్లి, సుల్తానాబాద్ సిఐ లు ప్రవీణ్, సుబ్బారెడ్డి, ఎస్సై చంద్ర కుమార్,



మున్సిపల్ కమిషనర్ రమేష్, ఎన్నికల అధికారి రాజయ్య తదితరులు ఉన్నారు.

# 18న జాబ్ మేళా

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకుల కోసం ఈనెల 18న జాబ్ వేల నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎం రాజశేఖర్ తెలిపారు. టాటా మోటార్స్ & హుండాయ్ కంపెనీల్లో 40 సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, పెద్దపల్లి, రామగుండం, కరీంనగర్ ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, ఈ ఉద్యోగాల కొరకు విద్యార్హతలు ఐటిఐ, డిప్లమా, ఎలక్ట్రికల్, మెకానికల్, ఏదైనా డిగ్రీ అర్హత, వయస్సు 19 సంవత్సరాల నుండి 25 సంవత్సరాలు ఉన్న నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని,ఆసక్తి గలవారు ఫిబ్రవరి 18న బుధవారం రోజు ఉదయం 11 గంటల నుంచి సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థు రూమ్ నెంబర్. 233 వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8985336947, 8121262441 ఫోన్ నెంబర్ నందు సంప్రదించాలని పేర్కొన్నారు.

## ఉపాధి హామీ పథకం, నర్సరీ పనులపై సమీక్ష సమావేశం

**సూర్య - ఎలిగేడు**




ఎలిగేడు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో గురువారం ఉపాధి హామీ పథకం 2026-27 సంవత్సరానికి సంబంధించిన నర్సరీ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీడీవో భాస్కర్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులను వేగవంతం చేసి అర్హులైన కూలీలకు నిరంతర ఉపాధి కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. గ్రామాల వారీగా కూలీల సంఖ్యను పెంచుతూ, పనులు సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. పనుల ప్రగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని పేర్కొన్నారు.అలాగే 2026-27 సంవత్సరానికి సంబంధించిన నర్సరీ పనులను ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా చేపట్టి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. నర్సరీల ఏర్పాటు, మొక్కల పెంపకం, సంరక్షణ తదితర అంశాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ఈ సమావేశంలో ఏపీఓ సదానందం, టీఏ రంజిత్, మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**- దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా పెద్దపల్లిలో నిరసన**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. దేశవ్యాప్తంగా నిర్వహించిన సార్వత్రిక సమ్మెలో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్తూపం వద్ద బుధవారం వివిధ కార్మిక, రైతు, ప్రజాసంఘాలు సంయుక్తంగా నిరసన కార్యక్రమం చేపట్టాయి.సిపిఐ, తెలంగాణ ప్రజా ఫ్రంట్ (TPF), రైతు కూలి సంఘం, ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ (AIFTU), సీపీఐ(ఎంఎల్) ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని భావిస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కులను హరించేలా ఉన్నాయని ఆరోపించారు. ఉద్యోగ భద్రత, కనీస వేతనం, పని గంటలు, యూనియన్ హక్కుల విషయంలో కార్మికులకు నష్టం కలిగించే విధానాలను ప్రభుత్వం తీసుకువస్తోందని విమర్శించారు. నిరసన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్మికులు, రైతులు, మహిళలు పాల్గొని నినాదాలు చేశారు. శాంతియుతంగా సాగిన ఈ కార్యక్రమం అనంతరం నాయకులు తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సదానందం, టీపీఎఫ్ గుమ్మడి కొమరయ్య, రైతు కూలి సంఘం వెలుతురు సదానందం, ఏఐఎఫ్ టు యు రత్నకుమార్, సిపిఐ (ఎంఎల్) కోరేపు రాజయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠ

## - తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

**సూర్య, హుజురాబాద్**




హుజురాబాద్ మున్సిపాలిటీకి ఈ నెల 11న జరగగా ఓట్ల లెక్కింపు ఈనెల 13న శుక్రవారం జరగనుండడంతో ఎన్నికల్లో పోటీ చేసిన 143 మంది అభ్యర్థుల భవితవ్యం ఎలా ఉంటుందోనన్న ఉత్కంఠ సర్వత్ర కనిపిస్తుంది. హుజూరాబాద్ మున్సిపాలిటీలో 30 వార్డులు ఉండగా అధికార పార్టీ కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్, బిజెపి, బిఎస్పీ, ఫార్వర్డ్ బ్లాక్ జాగృతి లతో పాటు పలువురు స్వతంత్ర అభ్యర్థులు పోటీ పడ్డారు. మొత్తం 143 మంది అభ్యర్థులు పోటీ చేయగా వారిలో 30 మంది గెలవనున్నారు. తాము విజయం సాధించడం కోసం అన్ని పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు శక్తికి మించిన విధంగా ప్రయత్నాలు చేశారు. గెలవడం కోసం మద్యం, డబ్బు, బహుమతులు ఇచ్చి ఆకట్టుకోవడానికి ప్రయత్నం చేశారు. ఒక వార్డులో పోటీ చేసే అభ్యర్థులు ప్రతి ఓటరుకు తమనే గెలిపించాలని అడగకుండా డబ్బులు ఇస్తుండడంతో వారు ఎవరికి ఓటు వేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. దాంతో కొంత మంది అందరూ వచ్చి కలిశారు, బహుమతులు ఇచ్చారు. కాబట్టి అందరికీ ఓట్లు పంచుదాం అనే ఆలోచన చేయగా, మరి కొంత మంది ఆ డబ్బులు మన దగ్గర సంపాదించినవే కదా ఇస్తే తీసుకుందాం... అంతేగాని వారికి ఓటు వేయనవసరం లేదు అంటూ తమకు నచ్చిన వారికి ఓటు వేశారు. ఓటర్ల మనోగతం ఇలా ఉండడంతో అభ్యర్థులు సైతం తమ గెలుపు ఖచ్చితంగా చెప్పలేకపోతున్నారు. ప్రతి ఒక్కరు కూడా గెలుపు ధీమా వ్యక్తం చేస్తున్న లోలోపల మాత్రం ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుత.ున్నారు. ఓటర్ల మనోగతాలను బట్టి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు పూర్తిగా చైర్మన్ పదవి చేజిక్కించుకునే మ్యాజిక్ ఫిగర్ అయిన 16 వార్డు సభ్యులు గెలిచే పరిస్థితి కనబడటం లేదు. దీంతో తప్పనిసరిగా బిజెపి అభ్యర్థులపై లేక ఇండిపెండెంట్‌లపై ఆధార పడాల్సి ఉంటుంది. ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ వచ్చే పరిస్థితి కనబడకపోవడంతో బిజెపి నుండి గెలిచిన అభ్యర్థుల ఓటు కీలకం కానుంది. దాంతో క్యాంపు రాజకీయాలకు ఆయా పార్టీలు తెరతీస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థులందరూ శుక్రవారం ఉదయం ఒక ప్రదేశంలో ఉండాలని మౌఖికంగా సూచనలు వచ్చినట్లు ప్రచారం జరుగుతుంది. శుక్రవారం ఉదయం ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుండడంతో మధ్యాహ్నం వరకు ఎవరు గెలుస్తారు... ఎవరు ఓడుతారో... తెలిసిపోతుంది. స్పష్టమైన మెజారిటీ కనబడకపోవడంతో ప్రతి ఒక్కరిలో ఫలితాలు ఏ విధంగా ఉంటాయోనని ఉత్కంఠ నెలకొంది.

### కౌంటింగ్ సందర్భంగా...

# కాంగ్రెస్ అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలి

## - కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

**సూర్య, కరీంనగర్**

కరీంనగర్ ఎస్ ఆర్ ఆర్ కళాశాలలో శుక్రవారం జరిగే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు సూచించారు. కౌంటింగ్ ప్రక్రియలో నియమ నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అభ్యర్థులను కోరారు.గురువారం రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ "కౌంటింగ్ కేంద్రానికి కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థులు, ఏజెంట్లు శుక్రవారం ఉదయం ఆరు గంటల వరకే కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను పూర్తిగా అనుసరించాలన్నారు. ప్రతి రౌండ్‌ను జాగ్రత్తగా పరిశీలిస్తూ, ఎటువంటి సందేహాలు ఉన్నా అధికారుల దృష్టికి తీసుకు రావాలి," అని తెలిపారు. కౌంటింగ్ హాల్‌లో క్రమశిక్షణ పాటించడం అత్యంత అవసరమని ఆయన స్పష్టం చేశారు. అనవసర వివాదాలకు దూరంగా ఉండాలని, కౌంటింగ్ సిబ్బందితో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. అభ్యర్థులు ఏజెంట్లు గుర్తింపు కార్డులు తప్పనిసరిగా కలిగి ఉండాలని, అనుమతించిన నియమాల మేరకు మాత్రమే వ్యవహరించాలని వెలిచాల రాజేందర్ రావు అన్నారు. కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని రాజేందర్ రావు కోరారు.

# కౌంటింగ్ సెంటర్‌ల వద్ద పటిష్టమైన మూడెంచల బందోబస్తు

## - ర్యాలీలు, సభలు, సమావేశాలకు అనుమతి లేదు - పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**సూర్య-గోదావరిఖని:**




రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పారదర్శకంగా ఫలితాలు ప్రకటించేందుకు పటిష్టమైన మూడెంచల బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఈ మేరకు గురువారం గోదావరిఖని డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను సీపీ సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఓట్ల లెక్కింపు భద్రతలో భాగంగా కౌంటింగ్ కేంద్రాల లోపలి భాగం, బయటి ప్రాంగణం, వెలుపలి ప్రధాన రహదారుల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కౌంటింగ్ కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిలో, వెలుపలి రహదారుల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం 144 సెక్షన్ అమలులో ఉన్నందున ప్రజలు గుంపులుగా చేరకుండా ఉండాలని సూచించారు. ప్రజలు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. రిటర్నింగ్ అధికారి జారీ చేసిన ఫోటో గుర్తింపు కార్డును భద్రతా సిబ్బందికి చూపించిన వారికే కౌంటింగ్ కేంద్రంలోకి ప్రవేశం ఉంటుందని తెలిపారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, లైటర్లు వంటి నిషేధిత వస్తువులను కౌంటింగ్ హాల్ లోకి తీసుకెళ్లేందుకు అనుమతి లేదన్నారు. ర్యాలీలు, సభలు, సమావేశాలకు అనుమతి లేదని, బాణాసంచా, డీజేలను పూర్తిగా నిషేధించినట్లు స్పష్టం చేశారు.

## అనారోగ్యంతో బాధపడుతూ అంగన్వాడీ టీచర్ మృతి

**సూర్య సారంగాపూర్**



అనారోగ్యంతో బాధపడుతూ అంగన్వాడీ టీచర్ మృతి చెందిన సంఘటన సారంగాపూర్ మండలంలోని పెంబట్ల గ్రామంలో జరి గింది.స్థానికుల సమాచారం మేరకు గ్రామానికి చెందిన అన్నపూర్ణ అంగన్వాడీ టీచర్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం ఇంట్లో ఉదయం ఆకస్మాత్తుగా మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.జగిత్యాల జిల్లా సంక్షేమ అధికారి రాజు కుమార్ తక్షణ సహాయం కింద 20 వేయిల రూపాయలు ఆర్థిక సహాయం అందించి మృతురాలి కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## గ్రామపంచాయతీని సందర్శించిన డి ఎల్ పి ఓ

**సూర్య - ఎలిగేడు**



ఎలిగేడు గ్రామపంచాయతీని డిఎల్‌పిఓ దేవకీ దేవి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కప్పల ప్రవీణ్, గ్రామపంచాయతీ కార్యదర్శి ఆమెకు ఈ సందర్భంగా శాలువా, పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. గ్రామంలో అమలవుతున్న అభివృద్ధి పనులు, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, నిధుల వినియోగంపై డిఎల్‌పిఓ సమీక్ష నిర్వహించారు. పనులను ప్రాధాన్యంగా చేపట్టి సమయానికి పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బాండ్ షరతులు ఉల్లంఘించిన హిస్టరీ షీటర్‌కు రూ. 20 వేల జరిమానా

**సూర్య, శంకరపట్నం**



సమ్మక్క – సారలమ్మ జాతరలో అలజడి సృష్టించి, పోలీసుల విధి నిర్వహణకు ఆటంకం కలిగించిన ఒక హిస్టరీ షీటర్‌కు అధికారులు భారీ జరిమానా విధించారు. శంకరపట్నం మండలం తాడికల్ గ్రామానికి చెందిన పప్పు మల్లేష్ పై ఇప్పటికే కేశవపట్నం పోలీస్ స్టేషన్‌లో హిస్టరీ షీట్ నమోదై ఉంది.ఇటీవల జరిగిన జాతరలో మల్లేష్ న్యూసెన్స్ సృష్టించడమే కాకుండా, అక్కడే ఉన్న పోలీసులతో దురుసుగా ప్రవర్తించారు. గతంలోనే ఇతని ప్రవర్తన దృష్ట్యా పోలీసులు 'బైండోవర్' చేసి బాండ్ తీసుకున్నప్పటికి మళ్లీ నిబంధనలను అతిక్రమించారు. ఎస్ఐ శేఖర్ రెడ్డి గురువారం మల్లేష్ పై కేసు నమోదు చేసి, మండల తహశీల్దార్ కె.సురేఖ ముందు హాజరుపరిచారు.బాండ్ షరతులను ఉల్లంఘించినందుకు గానూ తహశీల్దార్ అతనికి రూ.20,000 జరిమానా విధించారు. బైండోవర్ అయిన వ్యక్తులు మళ్లీ నేరాలకు పాల్పడితే రూ. 1 లక్ష వరకు జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష తప్పదని, మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు.

## కాంగ్రెస్ అభ్యర్థులు నిత్యం అందుబాటులో ఉండాలి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**- మున్సిపల్ ఎన్నికలపై సమీక్ష సమావేశం**

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, పార్టీ అభ్యర్థులకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.గత పాలకులు వేములవాడ పట్టణాన్ని అభివృద్ధి చేయలేదని, కానీ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేస్తుందని ఆది శ్రీనివాస్ అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ వెంట నడుస్తున్నారని, వారి ఆశలను నెరవేర్చేందుకు కృషి చేస్తామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజ సేవ చేయాలని ఆది శ్రీనివాస్ కోరారు. ప్రచార సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని అన్నారు. ఈ ఎన్నికల టికెట్ ఆశించి రాని వారికి నేను అండగా ఉంటానని ఆది శ్రీనివాస్ అన్నారు. భవిష్యత్తులో ఏ ఎన్నిక జరిగినా కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం ప్రతి ఒక్కరూ పాటు పడాలని కోరారు.

## కార్మిక సంఘాల నిరసన

**సూర్య గన్నేరువరం**

గన్నేరువరం మండలంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలని అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ఆశా కార్యకర్తలు గురువారం గన్నేరువరం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి అనంతరం మండల తాసిల్దార్ కార్యాలయం లో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సంఘాల అధ్యక్షులు మాట్లాడుతూ అంగనవాడి టీచర్స్ లేబర్ హెల్పర్స్ ఆశా కార్యకర్తలకు కనీస వేతనం ఉద్యోగ భద్రత కల్పించాలని ఆశా కార్యకర్తలకు ఫిక్స్ డిపాజిటివ్ విధానం చెల్లించాలని అంగన్వాడీ టీచర్లకు అదనపు పనులు రద్దు చేయాలని అర్హులైన టీచర్లకు ప్రమోషన్ ఇవ్వాలని ఆశా వర్కర్లకు కేంద్రం పెంచిన జీతాలను అమలు చేయాలని అంగన్వాడీ టీచర్లకు అమలుకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రెండు లక్షల ఆయాలకు లక్ష రూపాయలు అమలు పరచాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చో క్కల శ్రీశైలం జిల్లా కౌన్సిల్ సభ్యుడు కాంతల అంజిరెడ్డి అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షులు ముంజా రజిత ప్రధాన కార్యదర్శి పులి శారద ఆశా కార్యకర్తల అధ్యక్షులు సంపత్ లావణ్య కార్యదర్శి విజయలక్ష్మి అఖిల భారత విద్యార్థి సమాఖ్య మండల కార్యదర్శి ములకల పవన్ గన్నవరం గ్రామ కార్యదర్శి అంజయ్య చారి ఎండి నయుం అధిక సంఖ్యలో సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# గెలిచిన వారు నిలిచేనా...?

## - గెలుపు గుర్రాలను కట్టడి చేయడానికి పార్టీల ప్రత్యేక దృష్టి

**సూర్య జమ్మికుంట**

హోరాహోరీగా సాగిన మున్సిపల్ ఎన్నికల పోరు చివరి దశకు చేరుకుంది ఎన్నికల ముందు వరకు గెలుపు వ్యూహం రచిస్తే కౌంటింగ్ అనంతరం గెలిచిన అభ్యర్థులను కాపాడుకోవడానికి మరింత జాగ్రత్త వహించాల్సి ఉన్నది శుక్రవారం ఫలితాలు వెల్లడి కానుండడంతో ప్రధాన పార్టీలు గెలుపు గుర్రాలపై ప్రత్యేక దృష్టి సారించారు. జమ్మికుంట మున్సిపాలిటీలో 30 వార్డుల గాను ప్రతి వార్డు కౌన్సిలర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో కీలకం కానున్న నేపథ్యంలో గెలిచిన కౌన్సిలర్లపై




ప్రత్యేక దృష్టి సారించనున్నారు గెలిచినానంతరం పార్టీ అభ్యర్థులు పక్కదారి పట్టకుండా పటిష్టమైన వ్యూహంతో గెలుపు గుర్రాలను కట్టడి చేయడానికి ప్రధాన పార్టీల రాష్ట్ర నాయకత్వం ప్రతి మున్సిపాలిటీకి ఇన్చార్జిలను నియమించింది. గెలిచిన వారిని గెలిచినట్టు కట్టడి చేయడానికి వ్యూహాలను సిద్ధం చేశారు. ఎన్నికల ఫలితాలలో హంగు ఏర్పడితే గెలిచిన అభ్యర్థులు ప్రలోభాలకు గురై ఇతర పార్టీలకు జంపింగ్ చేసే అవకాశం ఎక్కువగా ఉండడంతో ముందుగానే వారిని కట్టడి చేయడానికి ప్రధాన పార్టీల అధిష్టానాలు వారికి అనుగుణంగా ప్రత్యేక వ్యూహాలను అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఫలితాలు ఎలా ఉన్నా గెలిచిన వారందరిని తీసుకొని ఇతర ప్రాంతాలకు తరలించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు.

# మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు

## - కరీంనగర్ నగరంలో ట్రాఫిక్ దారి మళ్లింపు
## - ప్రజలు సహకరించాలని టౌన్ ఏసీపీ వెంకటస్వామి విజ్ఞప్తి



**సూర్య కరీంనగర్**

మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపును పురస్కరించుకుని, లెక్కింపు కేంద్రాల వద్ద రద్దీని నివారించేందుకు, సామాన్య ప్రజలకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండేందుకు నగరంలో ట్రాఫిక్ దారి మళ్లింపు చర్యలు చేపట్టినట్లు టౌన్ ఏసీపీ వెంకటస్వామి తెలిపారు. ఈ ఆంక్షలు ఓట్ల లెక్కింపు ముగిసే వరకు అమలులో ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

**- జగిత్యాల నుండి కరీంనగర్ వైపు వచ్చే వాహనాలు**

జగిత్యాల నుండి కరీంనగర్ వైపు వచ్చే అన్ని రకాల వాహనాలను రేకుర్తి చౌరస్తా వద్ద మళ్లిస్తారు. ఈ వాహనాలు శాతవాహన యూనివర్సిటీ, కొత్తపల్లి పోలీస్ స్టేషన్ రోడ్ మీదుగా చింతకుంట ద్వారా నగరంలోకి చేరుకోవాల్సి ఉంటుంది.

**- కరీంనగర్ నుండి జగిత్యాల వైపు వెళ్లే వాహనాలు**

నగరం నుండి జగిత్యాల వైపు వెళ్లే వాహనాలు తెలంగాణ చౌక్, రామ్‌నగర్,పద్మనగర్, చింతకుంట మీదుగా కొత్త పల్లి పోలీస్ స్టేషన్ రోడ్,అక్కడి నుండి శాతవాహన యూనివర్సిటీ, రేకుర్తి చౌరస్తా మీదుగా జగిత్యాల వైపు వెళ్లాలని సూచించారు.ఓట్ల లెక్కింపు సజావుగా సాగేందుకు వాహనదారులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఏసీపీ కోరారు. ఎమర్జెన్సీ వాహనాలు మినహా మిగిలిన అన్ని వాహనాలు పైన పేర్కొన్న ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని ఆయన సూచించారు.

## కార్మిక వ్యతిరేక నిర్ణయాలు ఉపసంహరించుకోవాలి

**- ఉద్యోగుల ఒకరోజు సమ్మె**

**సూర్య, హుజురాబాద్**




కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల, కార్మికుల, కర్షకుల ప్రయోజనాలకు వ్యతిరేక విధానాలను మానుకోవాలని, వాటిని ఉపసంహరించుకోవాలని పలువురు కార్మిక, ఉద్యోగ సంఘ నాయకులు అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను పురస్కరించుకొని కార్మిక, కర్షక ఉద్యోగ సంఘాల నాయకులు ఒకరోజు సమ్మె నిర్వహించారు. సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఎల్ఐసి ఉద్యోగుల ఒకరోజు సమ్మె చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నాలుగు నూతన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని అన్నారు. భీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పెంపును ఉపసంహరించుకోవాలని అన్నారు. ఈ సమ్మెలో యూనియన్ అధ్యక్షులు జి. రుషిత్ రెడ్డి, కార్యదర్శి ఎం. ప్రేమ్ కుమార్‌తో పాటు శ్రీనివాస్, రవి కుమార్, చందర్, కుమారస్వామి, బి. కుమారస్వామి, ఇతర ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

**- మున్సిపల్ కమిషనర్ అయాజ్**

**సూర్య జమ్మికుంట**



జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం జరగనున్న కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జమ్మికుంట కమిషనర్ ఆయాజ్ తెలిపారు. గురువారం కౌంటింగ్ జరిగే ప్రదేశాన్ని ఆయన పరిశీలించారు. ఉదయం ఎనిమిది గంటల నుండి కౌంటింగ్ ప్రారంభమవుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఐదు హాళ్లలో కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఒక్కోహాలులో ఆరు వార్డుల చొప్పున మొత్తం 30 వార్డుల్లో 30 మంది అధికారులు 60 మంది సహాయకులు కౌంటింగ్ విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎలక్షన్ ప్రశాంతంగా జరగడానికి సహకరించిన రాజకీయ పార్టీలు అభ్యర్థులు ప్రజలు అధికారులు కౌంటింగ్ ప్రక్రియ కూడా ప్రశాంతంగా సజావుగా జరగడానికి సహకరించాలని ఆయన కోరారు.

## రాష్ట్రస్థాయి యస్.జి.ఎఫ్ క్రికెట్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఈ నెల 13 నుండి 26 వ తేదీ వరకు తెలంగాణ పాఠశాల క్రీడా సమాఖ్య ఆద్వర్యంలో జడ్చర్ల మినీ స్టేడియం, జడ్చర్ల, మహబూబ్‌నగర్‌లో జరగనున్న 69వ తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్-17(బాలుర) క్రికెట్ ఛాంపియన్ షిప్ పోటీలకు స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని కె.విశ్వతేజ, 9వ తరగతి విద్యార్థి పి. కేదార్‌నాథ్‌లు ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ హన్మంతరావు తెలిపారు. అదేవిధంగా ఇటీవల సిరిసిల్ల జిల్లాలో జరిగిన అండర్-17(బాలుర) ఉమ్మడి జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డా.ఇ.ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వి.యు.యం.ప్రసాద్, కె.హన్మంతరావు, ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయ కర్త రబీంద్ర పాత్రో, వ్యాయామ ఉపాధ్యాయుడు యస్.రాజు, జి.మహేష్‌లు పాల్గొన్నారు.

## 17 ,18 వ డివిజన్‌లలో పద్మశాలిలదే హవా

**- కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్, సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి**

**సూర్య కొత్తపల్లి**



కరీంనగర్ నగరపాలక సంస్థలోని 17,18 డివిజన్‌లలో పద్మశాలిల హవా కొనసాగింది అని కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు అనుమల్ల చంద్రమౌళి పేర్కొన్నారు. 17వ డివిజన్‌లో పద్మశాలి అభ్యర్థి భారీ మెజార్టీతో గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 18వ డివిజన్‌లో పద్మశాలి అభ్యర్థి విజయం సాధిస్తాడు ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపల్లి పట్టణంలో మరోసారి పద్మశాలిల హవా పెద్ద ఎత్తున కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## శాతవాహన డైరీ ఆవిష్కరణ

**సూర్య కరీంనగర్**



శాతవాహన విశ్వవిద్యాలయంలోని పరిపాలన భవనంలో ఉపకులపతి ఆచార్య యు.ఉమేష్ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య పి. సతీష్ కుమార్, ఓఎస్డి టు విసి డా.హరికాంత్, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఇతర పరిపాలన అధికారులతో కలిసి డైరీని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విశ్వవిద్యాలయాన్ని విస్తరించేందుకు, ఉత్తర తెలంగాణలో మేలైన విద్యను అందించడంలో శాతవాహన విశ్వవిద్యాలయాన్ని ముందు వరుసలో నిలపడానికి ప్రయత్నం చేస్తున్నామని అభివృద్ధి బాటలో భాగంగా బోధన, బోధనేతర సిబ్బందితో కలిసి ముందుకు వెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.రమాకాంత్, ఆర్ట్స్&లా కళాశాల ప్రిన్సిపాల్ డా.పద్మావతి, పరీక్షల నియంత్రణ అధికారి డా.డి.సురేష్ కుమార్, అధ్యాపకులు డా.అబ్రరూల్ బకీ, డా.సరసిజ, ఆచార్య సుజాత, డా.శ్రీవాణి, డా.జెయంతి, అసిస్టెంట్ రిజిస్ట్రార్స్ వై కిషోర్, ప్రసాద్, వివిధ విభాగాధిపతులు, డైరీ కమిటీ సభ్యులు, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెలో ఎల్ఐసి ఉద్యోగుల ఆందోళన

**సూర్య కరీంనగర్**




10 కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఫిబ్రవరి 12న నిర్వహించిన దేశవ్యాప్త సమ్మెలో ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (AIIEA) ఆధ్వర్యంలో ఎల్ఐసి ఉద్యోగులు పాల్గొన్నారు. కరీంనగర్ డివిజన్‌లో ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ (ICEU) నేతృత్వంలో ఉద్యోగులు డివిజనల్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్లు కార్మిక హక్కులకు విరుద్ధమని విమర్శించారు. ఎల్ఐసి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిలిచి, సంస్థను బలోపేతం చేయాలని, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, పెన్షన్ సంబంధిత సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అనంతరం గీతాభవన్ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహించిన కార్మిక సంఘాల ర్యాలీలో ఎల్ఐసి ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని తమ డిమాండ్లకు మద్దతు తెలిపారు.

## బిజెపి నేత, సర్పంచ్ సొల్లు అజయ్ వర్మను పరామర్శించిన కేంద్రమంత్రి బండిసంజయ్ కుమార్

**సూర్య కరీంనగర్**



మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా కరీంనగర్ జిల్లా పరిషత్ వద్ద పోలీసులు జరిపిన లాఠీఛార్జిలో తీవ్రంగా గాయపడిన బిజెపి నేత, సర్పంచ్ సొల్లు అజయ్ వర్మను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పరామర్శించారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ నేతలు 58 డివిజన్‌లో దొంగ ఓట్లు వేయిస్తున్నారనే సమాచారం మేరకు కరీంనగర్ జిల్లా పరిషత్ పోలింగ్ కేంద్రానికి బిజెపి నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లిన నేపథ్యంలో పోలీసులు జరిపిన విచక్షణ రహిత లాఠీచార్జీలో బిజెపి రాష్ట్ర నాయకులు,గునుకుల కొండాపూర్ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ మోచేయి,కాలుకు తీవ్ర గాయాలయ్యాయి.తీవ్ర గాయాలపాలై కరీంనగర్లోని కార్తికేయ హాస్పిటల్‌లో చికిత్స పొందున్న అజయ్ వర్మను కేంద్ర మంత్రి బండి సంజయ్ పరామర్శించారు.ఈ సంద ర్భంగా మంత్రి బండి సంజయ్ వైద్యులతో మాట్లాడి అజయ్ వర్మకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

## ఆర్థిక అక్షర్యత ద్వారా కేవైసి, మని మ్యూల్ పై అవగాహన సదస్సు

**సూర్య, వీణవంక**



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండి యా వారి ఆదేశారం అనుసరంగా గురువారం వీణవంక మండలంలోని ఘన్ముకుల గ్రామంలో ఫైనాన్సియల్ లీటరరీ వీక్‌లో భాగంగా బ్యాంక్‌లో కేవైసి, మనీ మ్యూల్, సైబర్ క్రైమ్ గురించి బ్యాంక్ మేనేజర్ తెలిపారు. అదే విధంగా సిఎఫ్ఎల్ కౌన్సిలర్ పవన్ మాట్లాడుతూ...బ్యాంక్ అకౌంట్ పట్ల, సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్, పంచాయతీ సెక్రటరి, సిఎస్పి అశోక్ పాల్గొన్నారు.

# అందరి దృష్టి ఆ-ఐదు- వార్డుల ఫలితాలపైనే......

## - ప్రత్యేక కారణాలతో ఐదు వార్డులపై ప్రజల దృష్టి




**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట మున్సిపాలిటీకి జరిగిన ఎన్నికలలో ఫలితాలు శుక్రవారం తేలని ఉన్నాయి మొత్తం 30 వార్డులలో హోరాహోరీగా జరిగిన ఈ ఎన్నికలలో ప్రతి వార్డు రణరంగంగా తలపించింది అయితే రాజకీయ కారణాలవల్ల 5 వార్డుల ఎన్నికల ఫలితాలకు ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది పట్టణ ప్రజల దృష్టి మొత్తం ఈ ఐదు వార్డుల పైనే కేంద్రీకరించి ఉన్నది

**- 23 వార్డు లో గురు శిష్యుల పోరు**

ఓసి జనరల్ కు కేటాయించిన 23వ వార్డులో మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు సతీమణి రాధిక మాజీ కౌన్సిలర్ ములుగు దిలీప్ పోటీపడుతున్నారు ఎన్నికల ముందు వరకు ఇద్దరూ బిఆర్ఎస్ పార్టీలోనే ఉంటూ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తూ పట్టణంలో గురు శిష్యులుగా ప్రచారం పొందారు టికెట్ల కేటాయింపులో జరిగిన రాజకీయ విభేదాలు వల్ల బిఆర్ఎస్ నుండి రాజేశ్వరరావు సతీమణి రాధిక స్వతంత్ర అభ్యర్థిగా ములుగు దిలీప్ పోటీకి దిగడంతో సంచలనంగా మారి పట్టణంలో తీవ్ర చర్చించనియమైంది పోటాపోటీగా జరిగిన ప్రచారంలో ఎవరూ తగ్గకుండా ప్రజలను ఆకర్షించడంతో ఈ వార్డు ఫలితం కోసం పట్టణ ప్రజలే కాకుండా నియోజకవర్గ ప్రజలు కూడా ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు

**- 17వ వార్డు ముగ్గురు చైర్మన్ అభ్యర్థుల పోటీ**

జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ పదవి ఎస్సీ జనరల్ కు కేటాయించడంతో ప్రధాన పార్టీల నుండి పోటీ చేస్తున్న ఎస్సీ సామాజిక అభ్యర్థులు చైర్మన్ పీఠంపై కన్నేశారు కాగా 17వ వార్డు ఎస్సీ జనరల్ కాగా అందులో నుండి బిఆర్ఎస్ తరపున మాజీ మున్సిపల్ చైర్మన్ పోడేటి రామస్వామి బీజేపీ నుండి మాజీ జడ్పీ చైర్మన్ కనుమల్ల విజయ భర్త గణపతి కాంగ్రెస్నుండి పట్టణ అధ్యక్షుడు సంకరి రమేష్ లు పోటీ పడుతున్నారు ఈ ముగ్గురికి వారి పార్టీలు మెజార్టీ సాధిస్తే మున్సిపల్ చైర్మన్ గా ఎంపిక అయ్యే అవకాశం ఉండడంతో ఈ వార్డు ఫలితం ప్రజల దృష్టినాకర్శిస్తున్నది

**- 25 వార్డు ఇద్దరు తాజా మాజీ కౌన్సిలర్ల నడుమ పోటీ**

పట్టణంలోని 25వ వార్డులో తాజా మాజీ కౌన్సిలర్లు బచ్చు మాధవి శివశంకర్ రావికంటి వాసవి రాజకుమారులు పోటీ పడుతున్నారు ఇద్దరు వైశ్య సామాజిక వర్గానికి చెందినవారు కావడం ఒకరు రెండుసార్లు మరొకరు మూడుసార్లు గతంలో వరుసగా గెలిచి ఉండడంతో పట్టణ ప్రజల దృష్టి ఈ వార్డు పై మళ్ళింది రిజర్వేషన్లు అనుకూలించక ఒకే వార్డులో వీరు పోటీ చేస్తున్నారు ఎన్నికల ప్రచారం కూడా హోరాహోరీగా సాగడంతో ఈ వార్డు ఫలితం పై పట్టణ ప్రజలు ముఖ్యంగా వైశ్య సామాజిక వర్గం వారు ఆసక్తితో ఎదురుచూస్తున్నారు

**- జమ్మికుంట బంజారాహిల్స్ 30 వార్డు ఫలితం పై ఆసక్తి**

జమ్మికుంట పట్టణంలో అతి ఖరీదైన ప్రాంతంగా ఉండి జమ్మికుంట బంజారా హిల్స్ గా పేరు పొందిన 30 వార్డు ఫలితం పై పట్టణ ప్రజలలో విపరీతమైన ఆసక్తి నెలకొంది ఈ వార్డు ఓసి జనరల్ కు కేటాయించడంతో కాంగ్రెస్ పార్టీ నుండి గతంలో ఇక్కడి నుండి రెండు సార్లు గెలిచిన చందా రాజు బిజెపి పార్టీ నుండి మూడుసార్లు ఓటమి పొందిన బచ్చు శివన్న బిఆర్ఎస్ పార్టీ నుండి ఒకసారి ఓటమి పొందిన రామడుగు రవీందర్ రావు లు పోటీ బరిలో దిగారు గెలుపు కోసం ముగ్గురు అభ్యర్థులు అన్ని అస్త్ర శస్త్రాలతో పోరాటం చేసి ఫలితం కోసం ఎదురుచూస్తున్నారు అభ్యర్థుల కంటే ఆసక్తిగా పట్టణ ప్రజలు ఈ వార్డు ఫలితం కోసం వేచి చూస్తున్నారు

**- 19 వార్డుపై పై ప్రత్యేక దృష్టి**

పట్టణ పరిధిలోని కొత్తపల్లి రాజకీయాలలో ప్రత్యేక పాత్ర పోషిస్తున్న దేశం కోటి ఇవార్డులో పోటీ చేస్తున్నారు మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో ఉండి ఇల్లంతకుంట దేవాలయ చైర్మన్ గా పనిచేసాడు గత పాలకవర్గంలో కోటి సతీమణి స్వప్న మున్సిపల్ వైస్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించారు ప్రస్తుతం 19 అవార్డు ఓసీ జనరల్ కావడంతో అదే వార్డులో నుండి పోటీ కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న దేశం కోటికి మొదటిసారి ప్రత్యర్థి పార్టీ నుండి బలమైన సవాల్ ఎదురైంది బి ఆర్ఎస్ నుండి ఆర్థికంగా బలమైన ముస్లిం సామాజిక వర్గం నుండి ముంతాజ్ అహ్మద్ పోటీ చేస్తున్నాడు బి ఆర్ ఎస్ అభ్యర్థి కుటుంబం కొత్తపల్లి తో పాటు జమ్మికుంట మండలంలోని పేరు కలిగిన కుటుంబం కావడంతో కొత్తగా రాజకీయాలలో ఎంటర్ కావడంతో ఈ పోటీని రాజకీయ చతురతతో దేశిని కోటి ఎలా గట్టేక్కుతాడో అన్న ఆసక్తితో పట్టణ ప్రజలు ఈ వార్డు ఫలితం పై ఆసక్తితో ఎదురుచూస్తున్నారు

# ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు పూర్తి

## - అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ

**సూర్య-గోదావరిఖని:**




పురపాలక ఎన్నికల్లో భాగంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించిన 59 డివిజన్ ల ఓట్ల లెక్కింపునకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జ్ కమిషనర్ జె.అరుణశ్రీ తెలిపారు. శుక్రవారం ఓట్ల లెక్కింవు నిర్వహించేందుకు గోదావరిఖని పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ ఓట్ల లెక్కింపు ప్రక్రియలో పాలు పంచుకునే సిబ్బంది, ఆర్ఓ లు, ఎఆర్ఓ లకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లెక్కింపు ప్రక్రియలో పాలుపంచుకునే సిబ్బంది ఉదయం 6.00 గంటలకే కౌంటింగ్ సెంటర్ లో రిపోర్ట్ చేయాలని చెప్పారు. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ఆ తరువాత అన్ని డివిజన్లకు సంబందించి ఏక కాలంలో బ్యాలెట్ బాక్సులలో పోలైన ఓట్ల లెక్కింపు జరుగుతుందని చెప్పారు. వెయ్యి ఓట్లకు ఒక రౌండ్ చొప్పున దాదాపు మూడు రౌండ్ లలో లెక్కింపు పూర్తవుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ సూపర్ వైజర్ గా, కౌంటింగ్ అసిస్టెంట్లుగా 180 మందిని ప్రత్యేకంగా నియమించడం జరిగిందని అన్నారు. ఇంకా కార్యక్రమంలో శిక్షకులు కె.శ్రీనివాస్, జె.శ్రీనివాస్ తో పాటు నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం ఎసిపి శ్రీహరి, టిపిఎస్ నవీన్, డిఈ శాంతి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో పంచాయతీ కార్మికుడి మృతి.

**సూర్య సారంగాపూర్**



విద్యుత్ షాక్ తగిలి పంచాయతీ కార్మికుడు మృతి చెందిన సంఘటన సారంగాపూర్ మండలంలోని రంగపేట గ్రామంలో జరిగింది.రంగపేట గ్రామానికి చెందిన మేసు సుందర్ రావు అనే వ్యక్తి గత సంవత్సరాలుగా గ్రామ పంచాయతీలో మల్టీ వర్కర్ గా విధులు నిర్వహిస్తున్నాడు.విధులలో బాగంగా ఉదయం కరెంట్ పని చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి అక్కడిక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.మృతిని భార్య మేసు రత్నమ్మ పిర్యాదు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పాకాల గీత పేర్కొన్నారు.

# సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

## - ప్రతి గర్భిణీకి టీఫా తప్పనిసరి - మాతా శిశు కేంద్రంలో మరిన్ని పడకలు

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సాధారణ ప్రసవాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, తప్పనిసరి అయితేనే సిజేరియన్ చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్య బృందానికి సూచించారు. కరీంనగర్ మాత శిశు సంరక్షణ కేంద్రాన్ని గురువారం తనిఖీ చేశారు. గర్భిణీలు, పిల్లల వార్డును సందర్శించి వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇక్కడి సమావేశ మందిరంలో గైనకాలజిస్టులు, అనస్తీసియా, పిల్లల వైద్యులు, రేడియాలజిస్టులు తదితరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఎక్కువ సంఖ్యలో సాధారణ ప్రసవాలు జరగడం విశేషమని అన్నారు. ఆదిలాబాద్ తర్వాత జిల్లాలోని పిహెచ్సిల్లో ప్రసవాల సంఖ్య ఎక్కువగా ఉందని తెలిపారు. అదేవిధంగా మాత శిశు సంరక్షణ కేంద్రంలో డెలివరీల సంఖ్య ఎక్కువగా ఉందని తెలిపారు. అయితే సాధ్యమైన మేర సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గర్భిణికి ముందు నుంచే సాధారణ ప్రసవం ఆవశ్యకతను ఏఎన్ఎం, ఆశా వర్కర్ల ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలిపారు. శుక్రవారం సభలకు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది హాజరై సాధారణ ప్రసవం ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ప్రతి గర్భిణీకి టీఫా స్కాన్ తప్పనిసరి అని తెలిపారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో మరొక టీఫా మిషన్ తెప్పించేందుకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, మాతా శిశు కేంద్రంలో అవసరమైన వైద్య పరికరాల జాబితా సమర్పించాలని, వాటిని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో మరిన్ని పడకలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్ ను ఆదేశించారు. ఈ సమావేశ ంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఆర్ఎంవో నవీనా, ప్రోగ్రాం అధికారి సనా, వివిధ విభాగాలకు చెందిన వైద్యాధికారులు పాల్గొన్నారు.



### మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు

# కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత

## - నగర పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత (Three-tier Security) ఏర్పాటు చేసినట్లు నగర పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలి పారు. గురువారం కరీంనగర్‌లోని అస్త్ర కన్వెన్షన్ హాలులో ఏర్పాటు చేసిన పోలీస్ బ్రీఫింగ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని, బందోబస్తు విధుల్లో ఉన్న అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా సీపీ మాటా ్లడుతూ.. కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో శాంతిభద్రతల కు విఘాతం కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. కౌంటింగ్ కేంద్రం వెలుపల 100 మీటర్ల దూరం నుండే తనిఖీలు ప్రారంభమవుతాయి. అనుమతి పత్రాలు (Passes) ఉన్న వారిని మాత్రమే క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాత లోపలికి అనుమతిస్తారు. ఏజెంట్లు, అభ్యర్థులు, సిబ్బంది తమ వెంట అగ్గిపెట్టెలు, సిగరెట్లు, వాటర్ బాటిళ్లు, ద్రవ పదార్థాలు (Liquids), ఇతర ఫ్లెమబుల్ (మంటలు చెలరేగే) వస్తువులను తీసుకురావడంపై పూర్తిగా నిషేధం విధించారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు ఉన్న వారికి మాత్రమే ప్రవేశం ఉంటుంది.కౌంటింగ్ కేంద్రాల వద్ద మరియు నగర వ్యాప్తంగా నిత్యం పెట్రోలింగ్ నిర్వహి స్తూ నిఘా ఉంచుతామని సీపీ తెలిపారు. కౌంటింగ్ అనంతరం గెలుపొందిన అభ్యర్థులు ఎటువం టి విజ యోత్సవ ర్యాలీలు నిర్వహించడానికి అనుమతి లేదని సీపీ స్పష్టం చేశారు. డీజే వినియోగంపై పూర్తి నిషేధం ఉందని, నిబంధనలు అతిక్రమిస్తే డీజే పరికరాలను సీజ్ చేయడమే కాకుండా సంబంధిత వ్యక్తులపై కఠినమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరిం చారు.ఎన్నికల ఫలితాల వేళ ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసులకు సహకరించి శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని సీపీ గౌష్ ఆలం కోరారు.






# ఇల్లంతకుంట పేరుకు పెద్ద మండలం.

**- డిప్యూటీ తహశీల్దార్ కుర్చీ ఖాళీ, ఈ పంచాయతీ ఆపరేటర్లు విధులు బహిష్కరించిన పట్టించుకోరు.**

**- జిల్లా ఉన్నత అధికారులు జర మా మండలాన్ని పట్టించుకోండి.**

**- పొత్తూరు సర్పంచ్ పట్నం అశ్విని శ్రీనివాస్.**



సూర్య, ఇల్లంతకుంట.

జిల్లాలోనే ఇల్లంతకుంట పెద్ద మండలం, ఇల్లంతకుంట మండలంలో తాహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాహసిల్దార్ లేక మండల ప్రజలు చిన్న చిన్న సర్టిఫికెట్లకు కూడా ఇబ్బందులు పడుతున్నారని, జిల్లాలోనే ఎక్కువ గ్రామాలు ఉన్న మండలంలో డిప్యూటీ తాహసిల్దార్ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ,వెంటనే ఇల్లంతకుంట మండలానికి డిప్యూటీ తాహసిల్దార్ ని ఇవ్వాలని పొత్తూరు సర్పంచ్ పట్నంఅశ్విని గురువారం ప్రకటనలో కోరారు. జిల్లాలోనే ఎక్కువ గ్రామాలు ఉన్న ఇల్లంతకుంట మండలంలో ఈ పంచాయతీ ఆపరేటర్లు విధులు బహిష్కరించడం వల్ల గ్రామపంచాయతీలో ఉన్న నిధులను వాడుకోలేని దుస్థితిలో కేవలం ఇల్లంతకుంట మండలం మాత్రమే ఉంది. మిగతా మండలాల్లో ఈ పంచాయతీ ఆపరేటర్లతో మండల ఉన్నతాధికారులు మాట్లాడి వారిని విధుల్లోకి తీసుకున్నారు. గ్రామపం చాయతీల్లో ఇప్పుడు జమైన నిధులను మొత్తం ఖర్చు చేస్తేనే మిగతా నిధులు జమ అవుతాయి. ఈ విషయం అధికారులకు తెలిసి కూడా ఈ పంచాయతీ అధికారులతో సమన్వయం చేయలేకవ ోతున్నారు. మండల ప్రజలకు కూడా ఈ పంచాయతీ ఆపరేటర్ల ద్వారా వచ్చే సర్టిఫికెట్లు రాలేక ఇబ్బంది పడుతున్నారు.జిల్లా అధికారులు ఇల్లంతకుంట మండలం పై దృష్టి పెట్టి పై సమస్యలను వెంటనే తీర్చాలని కోరారు.




## దేశవ్యాప్తంగా సమ్మె విజయవంతం

సూర్య - ఎలిగేడు

దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు గురువారం ఇచ్చిన పిలుపు మేరకు నిర్వహించిన సమ్మె విజయవంతంగా సాగిందని కార్మిక నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎలిగేడు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు కలిసి తహసిల్దార్ యాకన్నకు వినతి పత్రం సమర్పించారు. వినతిపత్రం సమర్పించిన అనంతరం నాయకులు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా అమల్లోకి తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కులను దెబ్బతీసేలా ఉండటమే కాకుండా ఉద్యోగ భద్రతను తగ్గించే ప్రమాదం ఉందని ఆరోపించారు. కార్మిక వర్గ ప్రయోజనాలను కాపాడేందుకు ఈ నెల 12న దేశవ్యాప్తంగా సమ్మెకు పిలుపునిచ్చామని, సమ్మెకు విస్తృత స్థాయిలో స్పందన లభించిందని పేర్కొన్నారు.కార్మికులకు కనీస వేతనాలు, సామాజిక భద్రత, పింఛన్, ఉద్యోగ భద్రత వంటి అంశాల్లో స్పష్టమైన హామీలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను విరమించి, కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ నవీన్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఇరుగురాల లచ్చయ్య, మండల జీపీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు తిట్ల శ్రీనివాస్, మండల వైస్ ప్రెసిడెంట్ కే. దేవేందర్, సిహెచ్ రమేష్, ఆర్. లక్ష్మణ్, హై కొండయ్య, రవీందర్, టీ. ప్రేమ్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, అమాలి సంఘాల అధ్యక్షులు, నాయకులు ,కార్మిక సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై సమ్మెకు మద్దతు తెలిపారు.

## 15న శివరాత్రి ఉత్సావాలు

సూర్య కరీంనగర్

మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 15న ఆదివారం కరీంనగర్ నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ దేవాలయం ప్రాంగణంలోని సుందరేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరుగుతాయని ఆలయ ఫౌండర్, చైర్మన్ వంగళ లక్ష్మణ్ తెలిపారు. ఉదయం 5.00 గంటలకు గర్భాలయంలో సుందరేశ్వర స్వామి వారికి పంచామృత అభిషేకం, ప్రాతఃకాల పూజ. 6.00 గంటల నుండి ఉత్సవ శివలింగంకు భక్తులచే అభిషేకాలు, అర్చనలు, సాయంత్రం 6గంటలకు గర్భాలయంలో



ప్రదోషకాల బిల్వార్చన, రాత్రి 9 గంటలకు నిశీపూజ, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, రాత్రి 12గంటలకు లింగోద్భవం , మహాహారతి, తీర్థప్రసాదాల వితరణ జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. .

## స్వచ్ఛతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**- సర్పంచ్ గోరువంతుల ప్రవీణ్ కుమార్**

మెట్పల్లి రూరల్ సూర్య

గ్రామస్తులు స్వచ్ఛా పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ గోరుమత్తుల ప్రవీణ్ పేర్కొన్నారు. మండలంలోని వేంపేట్ గ్రామంలోని రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలను తో లిగించి, చదును చేయించి మొహరం పోయించారు. ఈ పనులను ఎంపీడీఓ సురేష్ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంల ఉపసర్పంచ్ అల్లూరి సురేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజు, వార్డు మెంబర్ గోరుమంతుల రఘు లు ఉన్నారు.

## అంబటి మల్లికార్జున స్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు

సూర్య ఎండపల్లి



ఎండపల్లి మండలం మారేడుపల్లి గ్రామంలో అంబటి మల్లికార్జున స్వామి పట్నాలు, జాతర మహోత్సవానికి ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిసిసి అధికార ప్రతినిధి తాటిపర్తి శైలేందర్ రెడ్డి అంబటి మల్లన్నను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కొంగల జగదీశ్వర్ రెడ్డి సింగిరెడ్డి లింగారెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ సోమిశెట్టి రమేష్ గుర్రాల శ్రావణ్ రెడ్డి ఏం సి డైరెక్టర్ పోలోజు శ్రీనివాస్ ఆలయ కమిటీ డైరెక్టర్ రాయకోటి సోషల్ మీడియా కోఆర్డినేటర్ మన్నే జితేందర్ గెల్లు శ్రీనివాస్ గుమ్మడి లక్ష్మీనారా యణ నేరెళ్ల బుచ్చయ్య, లను ఒగ్గు పూజారుల తో పూజా కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కారోబార్ విధులపై ఎండివో కు ఫిర్యాదు

సూర్య సెంటినరీ కాలనీ



కమాన్ పూర్ గ్రామ పంచాయితీలో పనిచేసే కారోబార్ లు ఇ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ "గా కొనసాగిస్తున్న విషయం పై ఎంపిడిఓ సాధినేని ప్రియాంక కు 11వ వార్డు సభ్యులు మేరుగు కుమార్ వినతిపత్రం అందజేశారు. కారోబార్లు గా పని చేస్తున్న వ్యక్తులు ఇ- పంచాయతీ ఆపరేటర్లు గా కూడా పని చేస్తున్నారని, ప్రభుత్వ నిబంధనలు మరియు పంచాయతీ రాజ్ మార్గదర్శకాల ప్రకారం కారోబార్ మరియు ఈ- పంచాయతీ ఆపరేటర్ పోస్టులు వేర్వేరు వ్యక్తులు నిర్వహించాలని తెలిపారు. ఒకే వ్యక్తి రెండు, మూడు విధులు నిర్వహించడం వాళ్ల ఆర్థిక లావాదేవీలు, ఆన్లైన్ ఎంట్రీలు, రసీదు ల విషయం లో పారదర్శకత మరియు జవాబుదారితనం లోపించే అవకాశం ఉందని తెలిపారు. కావున వెంటనే తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## ఎస్ఆర్ఎస్ పి కెనాల్ కల్వర్టులను పరిశీలించిన ఏఈఈ

సూర్య సెంటినరీ కాలనీ



కమాన్ పూర్ మండలంలోని గుండారం రిజర్వాయర్, రాజాపూర్ కు వెళ్లే దారిలో ఎస్ఆర్ఎస్ పి కెనాల్ పై ప్రమాదకరంగా ఉన్న కల్వర్టులను ఏఈఈ రమేష్ పరిశీలించారు. నూతన కల్వర్టు ల కోసం ప్రతిపాదనలు పంపించాలని మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశించడంతో అధికారులు పరిశీలించి కొలతలు తీసుకున్నారు. వారి వెంట ఉప సర్పంచ్ అంబీరు రాజేందర్, వార్డు సభ్యులు సదయ్య, బొడ్డు రవి, మాజీ సర్పంచులు ఆకుల ఓదెలు, అద్దాల చంద్రయ్య, వర్క్ ఇన్స్పెక్టర్ సదానందం ఉన్నారు.

## సార్వత్రిక సమ్మె విజయవంతం

సూర్య చొప్పదండి




దేశవ్యాప్త కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సార్వత్రిక సమ్మె చొప్పదండి పట్టణంలో విజయవంతం అయ్యింది.ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఉప్పునూటి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన 12 సంవత్సరాల కాలంలో ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు ముందుకు తీసుకువస్తుంది అని అన్నారు దశాబ్ద కాలంలో కార్మికులు పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడం జరిగింది అని పేర్కొన్నారు.ఈ చర్యలు భారత రాజ్యాంగంలో ఆర్టికల్స్ 19 21 21 24 29 కి విరుద్ధమైనది కోడ్స్ అమలు జరుగుతే కార్మిక ఉద్యోగ సంఘాలు ఏర్పాటు కష్టతరం అవుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మారంపల్లి నాగభూషణం కార్యదర్శి కృష్ణారి సిఐటియు మండల కన్వీనర్ గంగిపల్లి కుమార్ ఎం శ్రీనివాసు శేఖర్ రైస్ మిల్ ఆపరేటర్ యూనియన్ నాయకులు చంద్ర రెడ్డి రాజిరెడ్డి వ్యవసాయ మార్కెట్ అమాలి సంఘం నాయకులు మారం సత్తయ్య గుంటి అంజయ్య మల్లేశం మున్సిపల్ యూనియన్ వడ్లూరు అంజయ్య కొత్తూరు లక్ష్మి మరియు నాయకులు నరసింగం మల్లేశం శేఖరు శ్రీనివాస్ సత్యనారాయణ తదితరులు 150 మంది కార్మికులు పాల్గొన్నారు

## కర్మ ముత్తారెడ్డి స్మారక జాతీయ స్థాయి కవితల పోటీలు నిర్వహణ

సూర్య సెంటినరీ కాలనీ

వసుంధర విజ్ఞాన వికాస మండలి (రిజిస్టర్డ్) ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు కర్మముత్తారెడ్డి స్మారకార్థం గత కొన్నేండ్లుగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి వచన కవితల పోటీలు ఈ ఏడాది కూడా నిర్వహించడం జరుగుతుందని కన్వీనర్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ పోటీలకు గాను పదో తరగతి లోపు విద్యార్థినీ, విద్యార్థులు ఒక విభాగంగా, అన్ని వయసుల వారు మరో విభాగంగా నిర్ణయించడం జరిగిందని, ప్రతి విభాగం నుంచి 5 కవితల చొప్పున మొత్తం 10 ఉత్తమ కవితలకు నగదు బహుమతులు అందజేస్తామని తెలిపారు. అనాథాశ్రయాలకు అమ్మనాన్నలు అనే అంశంపై పోటీలు నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులు ప్రస్తుతం పదో తరగతి లోపు చదువుతుండాలని తెలిపారు. విద్యార్థులు ధృవీకరిస్తూ ప్రధానోపాధ్యాయుని సంతకంతో కూడిన లేటర్ తప్పనిసరి అని, ఈ నెల 25వ తేదీ లోపు కవితలు పంపించాలని తెలిపారు. కవితలు పంపాల్సిన చిరునామా: కన్వీనర్, వసుంధర విజ్ఞాన వికాస మండలి (రిజిస్టర్డ్), ఇ,నెం- : 13-3/3/6/2జ, అవంతినగర్ తోట, మోతీనగర్, హైదరాబాద్ -500018 కి పంపించాలని తెలిపారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 8096677409 సంప్రదించాలని తెలిపారు.

## ద్వాదశ జ్యోతిర్లింగాల ప్రారంబోత్సవం

సూర్య,రాయికల్



రాయికల్ పట్టణంలోని శివాలయంలో సదుల సంతోష్ - సువర్ణ దంపతులు చే నిర్మితమైన ద్వాదశ జ్యోతిర్లింగాలను తహసీల్దార్ నాగార్జున, ఎంపీడీఓ చిరంజీవి,ఎస్సై సుదీర్ రావు ఆవిష్కరించి, అభిషేకించి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం తహసీల్దార్ నాగర్జున మాట్లాడుతు శివాలయం ను భక్తితో ఆర్థిక వనరులు సమకూరుస్తూ,ఆలయ అభివృద్ధికి తోడ్పడుతున్నా శివా సేవకుల సేవలు అభినందనీయం అని,వివిధ రాష్ట్రాలలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగాలను ఒకే చోటా భక్తులు దర్శనం అయ్యే విధంగా ఏర్పాటు చేసిన సదుల సంతోష్ సువర్ణ దంపతుల కృషి అభినందనీయం అని అన్నారు. ఈ సందర్భంగా విగ్రహ దాత మాట్లాడుతూ మా అమ్మ కోరిక నెరవేరిందని,గత మహా శివరాత్రి రోజు శైవ ఆలయాలన్ని దర్శనం చేసుకొని శివాలయంకు రాగ మా అమ్మ స్వర్గీయ సదుల లక్ష్మీదేవి -మల్లయ్య శివాలయంలో శివాలయంలో ఏదైన చేయాలని తనతో మాట తీసుకుందని, ఇంతలో ఆమె మరిణించగ ఆమె కోరికను ద్వాదశ జ్యోతిర్లీ లింగాలను భక్తులకు దర్శనం దక్కేల నిర్మాణం చేశామని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ పద్మయ్య,సదుల సాహితీ,దాసరి విద్యాసాగర్, రచన ,ఆశోక్,రాజ్యలక్ష్మి, అందే సురేష్ నీలిమా,గోల్డ్ గ్రూప్ సభ్యులు శివసేవకులు ఎనగందుల రమేష్, కడకుంట్ల జగదీశ్వర్,దాసరి గంగాధర్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

**- కెడిసిసి బ్యాంక్ మేనేజర్ కె.ఉదయశ్రీ**

**సూర్య, మంథని**

సైబర్ నేరాలైన లోన్ యాప్, లాటరి, పార్ట్ టైం జాబ్స్, విదేశీ ప్రయాణం, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం, పాన్ కార్డ్ అప్డేట్, ఆధార్ కార్డు లింకేజి పేరుతో మెసేజెస్, ఒటిపిలు రాగానే ఆశపడి ఓపెన్ చేసి మోసపోవద్దని కెడిసిసి బ్యాంక్ మేనేజర్ కె.ఉదయశ్రీ అన్నారు. గురువారం మంథని మండలం కాకర్లపల్లి గ్రామశీలో నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సులో కెడిసిసి బ్యాంక్ మేనేజర్ కె.ఉదయశ్రీ మాట్లాడుతూ, గూగుల్ లో లోన్స్ యాప్స్ కోసం సెర్చ్ చేయడం కానీ చేయవద్దని, నేరాగాళ్ళు మన అకౌంట్ లో కొంత ముందుగా డబ్బులు జమ చేసి, ఆ తదుపరి మన అకౌంట్ లోని డబ్బులను కాజేస్తారని అన్నారు. సైబర్ నేరగాల్లు ఆశ, భయం అనే రెండు అంశాల మీద సైబర్ నేరాలు చేస్తారని, డెబిట్, క్రెడిట్ కార్డులు ఉపయోగించేటప్పుడు కూడా చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సహకార బ్యాంక్ యందు ఖాతా కలిగిన ప్రతి ఒక్క ఖాతాదారు కేవైసీ వివరాలు సమర్పించాలని కోరారు.అలాగే ప్రతీ ఒక్క రైతుకు పంట ఋణం అందించేందుకు బ్యాంకు ఎల్లప్పుడూ ముందు ఉంటుందని, కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రుణ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. నగదు రహిత లావాదేవీలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సౌభాగ్య డిపాజిట్ పథకం 333 రోజులకు గాను సాధారణ పౌరులకు 8.0, సీనియర్ సిటిజన్లకు 8.5శాతం వడ్డీ సౌకర్యాన్ని కల్పిస్తున్నామని, అలాగే మహిళలకు ప్రత్యేకంగా 8.50 వడ్డీ సౌకర్యం కల్పిస్తున్నామని, ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఆర్థిక, జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు సహకార బ్యాంక్, సంఘాల ద్వారా అందిస్తున్న ఋణాలను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సహకార బ్యాంక్ ద్వారా పాడిపశు వులు, గొర్రెలు, పండ్లు, ఆయిల్ ఫాం తోటల పెంపకం, పాలీహౌస్లు, పవర్ టిల్లర్స్, గోదాంలకు, ట్రాక్టర్స్, హార్వేస్టర్లు, గోల్డ్ లోన్స్, స్వయం సహాయక సంఘాలకు, గృహ నిర్మాణాలు, కొనుగోళ్లకు, వ్యాపారస్తులకు, ఉద్యోగస్తులకు వ్యక్తిగత, విదేశీ విద్యా, మార్టిగేజ్, ఎస్ హెచ్ జి, జెఎల్ జీ, ఇళ్ల రిపేరుకు, ఇంటిరియర్ డెకరేషను, పీఎంఇజిపి, కార్పొరేషన్ ఋణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే సహకార బ్యాంక్ ద్వారా యూపిఐ, ఐఎంపిఎస్, గూగుల్ పే, ఫోన్ పే, ఆన్లైన్ సేవలు ఖాతాదారులకు ఎప్పుడూ అందుబాటు లో ఉన్నాయని, వీటిని ఉపయోగించుకోవాలని కోరారు. ప్రధానమంత్రి జీవన జ్యోతి పథకానికి రూ.436, ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకం రూ.20 చెల్లించి ఉపయోగించుకోవాలని ఖాతాదారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ కన్నెబోయిన కొమురయ్య, ఉపసర్పంచ్ ఆకుల ప్రత్యూష-సాయికుమార్, నాయకులు మెండె రాజయ్య, మాజీ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, కెడిసిసి బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ సందెబోయిన శ్రీనివాస్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్లు పోతరాజు సతీష్ కుమార్, వసంత, బ్యాంక్ సిబ్బంది పూజిత, మహేందర్, మహేశ్వరి, సాయి, సహకార సంఘం సిబ్బంది దుబ్బాక సదాశివ్,నారమల్ల విద్యాసాగర్,బొద్దుల సమ్మయ్య, పైడాకుల రాకేశ్, గుడేల్లి మధుమోహన్, రాగం అశోక్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.





## ఓసీపీ-1 ఓ.బి.డంపు పై అటవీ శాఖకు 102 హెక్టార్ల భూమి కేటాయింపు

**- అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్, నోడల్ ఆఫీసర్ పర్యటన**

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగుండం-3 ఏరియాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అటవీ శాఖ చీఫ్ కన్జర్వేటర్, నోడల్ ఆఫీసర్ సి.శరవణన్ (ఐ.ఎఫ్.ఎస్) పర్యటించారు. వారికి ముందుగా రామగిరి అతిథి గృహమునందు ఎస్టేట్స్ విభాగం జనరల్ మేనేజర్ టి.లక్ష్మీపతి గౌడ్, రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ నలజాల రాధాకృష్ణ లు పుష్ప గుచ్చాన్ని అందజేసి స్వాగతం పలికారు.అనంతరం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ ఉపరితల గని కోసం రామగుండం-3 ఏరియా ఓసీపీ-1 ఉపరితల గని పరిధిలోని ఓ.బి.దంపు పై కేటాయించిన 102 హెక్టార్ల (సి.ఎ.ల్యాండ్) భూమిని ప్రభుత్వ అటవీ శాఖకు అప్పగించడానికి చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఎస్టేట్స్ విభాగం జనరల్ మేనేజర్ టి.లక్ష్మీపతి గౌడ్, రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ వారికి వివరాలు తెలియజేశారు. వారితో పాటు అటవీశాఖ హైదరాబాద్ నుంచి విచ్చేసిన డిప్యూటీ చీఫ్ కన్జర్వేటర్ డాక్టర్ డి.సంహిత, సైంటిఫిక్ ఆఫీసర్ నవీన్, సింగరేణి ఫారెస్ట్రీ అడ్వైజర్ ఫర్గెన్, అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ (కాళేశ్వరం సర్కిల్) డాక్టర్ బి.ప్రభాకర్ (ఐఎఫ్ఎస్), డీ.ఎఫ్.ఓ.శివయ్య, ఎఫ్ఆర్ఓలు వినయ్ నాయక్, రమేష్, తో పాటు ఇతర సింగరేణి, ఫారెస్ట్రీ అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై గర్జించిన వీణవంక

**- సార్వత్రిక సమ్మె విజయవంతం**

**సూర్య, వీణవంక**

దేశవ్యాప్త కార్మిక సంఘాల పిలుపులో వీణవంక మండల కేంద్రంలో నిర్వహించిన సార్వత్రిక సమ్మె అత్యంత విజయవంతమైంది. ప్రాథమికోన్నత పాఠశాల నుండి బస్టాండ్ సెంటర్ వరకు కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ?ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పిల్లి రవి యాదవ్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత 12 ఏళ్లుగా ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని మండిపడ్డారు. దశాబ్దాల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో కార్మిక వర్గానికి గొడ్డలి పెట్టు లాంటి నాలుగు లేబర్ కోడ్స్ను తీసుకురావడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రద్దు చేసిన 29 కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 19, 21, 24, 29లకు విరుద్ధంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్స్ను వెంటనే ఉపసంహరించుకోవాలని, కార్మికుల సమిష్టి బేరసారాల శక్తిని దెబ్బతీయకూడదని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని, గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు. బిజెపి ప్రభుత్వం తన మొండి వైఖరిని వీడకపోతే, రానున్న రోజుల్లో అన్ని కార్మిక సంఘాలను ఏకం చేసి కేంద్ర ప్రభుత్వం గద్దె దిగే వరకు పోరాటాన్ని ఉధృతం చేస్తాం అని అన్నారు. ఈ సమ్మెలో సిఐటియు మండల కన్వీనర్ చొప్పరి శ్రీనివాస్, హమాలీ మండల కార్యదర్శి తడిగొప్పల రాజయ్య, జిపి మహంకాళి కొమురయ్య, దాసరపు శంకర్, కండే సదయ్య, మంత్రి రవి, ఆర్. రమేష్, చొప్పరి ఐలయ్యతో పాటు సుమారు 50 మంది కార్మికులు పాల్గొన్నారు.



## నూతన సిఅండ్ఎండి కి స్వాగతం పలికిన జిఎం(కో-ఆర్డినేషన్)

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ నూతన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ కు గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో జిఎం (కో-ఆర్డినేషన్) తాడబోయిన శ్రీనివాస్ పుష్పగుచ్చాన్ని అందజేసి ఘన స్వాగతం పలికారు. సింగరేణి సంస్థ కు సంబంధించిన పలు వివరాలను తెలియజేశారు.



# నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేసి పాత చట్టాలను కొనసాగించాలి

**- తహసీల్దార్ పర్నంది సుమన్‌కి వినతి...**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కేంద్ర బీజేపీ ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్న నాలుగు లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా సీఐటీయూ రామగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు యూనియన్ నాయకులు, ప్రజా సంఘాలు ర్యాలీగా వెళ్లి రామగిరి మండల తహసీల్దార్ పర్నంది సుమన్ కి వినతి పత్రం అందచేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేయదలచిన నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేసి పాత చట్టాలను కొనసాగించాలని, అలాగే అన్ని రంగాల కార్మికులకు నెలకు రూ.26,000 కనీస వేతనం అమలు చేయాలని, గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించి పనిదినాలను 200 రోజులకు పెంచాలని, 2025 విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని,కార్మిక, కర్షక, కూలి,వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి సీఐటీయూ మండల కన్వీనర్ మరియు కో కన్వీనర్ ఎద్దు కుమార్ , అహ్మద్ పాషా,వనజ రాణి, కె.రామచందర్, డి.కనకయ్య,సిహెచ్ శేఖర్, ఎం శ్యామల, చిందం శంకర్, బి విజయబాబు, వై సుగుణాకర్, ఆర్ సుష్మ,సిహెచ్ శ్రీలత, పి లక్ష్మి,వి రాజమణి,రాణి,బానయ్య,టి సుమలత, సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రతినిధులు మరియు ఇతర ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు పై యూరియా కొరతతో రైతుల నిరసన

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండలంలోని తాడికల్ సహకార సంఘం పరిధిలో యూరియా కొరత తీవ్ర రూపం దాల్చడంతో రైతులు జాతీయ రహదారి పై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. రబీ సీజన్‌కు అవసరమైన మోతాదులో యూరియా అందుబాటులో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలిపారు. వ్యవసాయ పనులతో తీరిక లేకుండా ఉన్న తమను రోడ్డెక్కే పరిస్థితి తీసుకువచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఖరీఫ్ సీజన్‌లో ఎదురైన సమస్యల నేపథ్యంలో ముందస్తు ప్రణాళికలు చేపట్టడంలో అధికారులు విఫలమయ్యారని రైతులు ఆరోపిం చారు. సహకార సంఘాల వద్ద గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని, దీంతో విలువైన సమయం వృథా అవుతోందని పేర్కొన్నారు. సకాలంలో యూరియా వేయకపోతే పంటల దిగుబడి పై ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. యాప్ ద్వారా మాత్రమే యూరియా బుకింగ్ చేయాలనే నిబంధన గ్రామీణ ప్రాంత రైతులకు భారంగా మారిందని తెలిపారు. స్మార్ట్‌ఫోన్ లేని నిరక్షరాస్య రైతులు ఇతరుల సహాయంపై ఆధారపడాల్సి వస్తోందని చెప్పారు. యాప్‌లో స్టాక్ ముగిసిందని చూపించడం వల్ల మరింత గందరగోళం నెలకొంటోందని వాపోయారు. యాప్ విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతిలోనే యూరియా సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఎలాంటి షరతులు లేకుండా సరిపడా మోతాదులో యూరియాను తక్షణమే అందించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.



# మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లు పూర్తి

**సూర్య, హుజురాబాద్:**
హుజురాబాద్ మున్సిపాలిటీ కి జరిగిన 2వ సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఈనెల 13వ తేది శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరగనుందని, దాని కోసం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హుజురా బాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్నికల కౌంటింగ్ కోసం మొత్తం ఐదు హాల్ లు ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. ఐదు హాళ్లలో మొత్తం



30 టేబుల్స్ పై వీటిని ఒక్క రౌండ్ లోనే లెక్కించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఓట్ల లెక్కింపు జరిగే సమయంలో 30 మంది కౌంటింగ్ సూపర్ వైజర్లు, 60 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు పని చేస్తారని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల ఏజెంట్లు సకాలంలో హాజరై కౌంటింగ్ సక్రమంగా జరిగే విధంగా సహకరించాలని అన్నారు. కౌంటింగ్ హాజరు కావాలనుకున్న వారికి తప్పనిసరిగా పాసులు అవసరమని, పాసులు లేని వారికి అనుమతి ఉండదని అన్నారు. అభ్యర్థులు తమ ఏజెంట్లను సమయాన్ని కంటే అరగంట ముందుగా కౌంటింగ్ కేంద్రానికి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

# ఇంచార్జ్ అధికారుల ఆధీనంలో సహకార సంఘాలు

**-సేవల పై రైతుల ఆందోళన**

**సూర్య, శంకరపట్నం**
శంకరపట్నం మండల పరిధిలోని తాడికల్, గద్దపాక, మెట్టుపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ప్రస్తుతం ఇంచార్జ్ అధికారుల ఆధీనంలో కొనసాగుతున్నాయి. పాలక వర్గాల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. దీంతో సంఘాల పని తీరుపై రైతుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఎన్నికైన పాలకవర్గాలు లేకపోవడంతో రైతులకు అవసరమైన సేవలు సకాలంలో అందడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. జిల్లాలో చివరిసారిగా 2020 ఫిబ్రవరిలో సహకార ఎన్నికలు నిర్వహించారు. ఐదేళ్ల పదవీకాలం ముగిసిన తర్వాత ప్రభుత్వం ఆరు నెలల పాటు పొడిగింపు ఇచ్చింది. 2025 ఫిబ్రవరిలో గడువు ముగియగా మరోసారి ఆగస్టు



వరకు, అనంతరం మరో ఆరు నెలలు పొడిగించింది. డిసెంబర్ 19న పాలకవర్గాలను రద్దు చేసి ప్రత్యేకాధికారులను నియమించారు. ప్రస్తుతం ఒక్కో అధికారికి నాలుగు సంఘాల బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం. ప్రస్తుతం రబీ సీజన్ కొనసాగుతున్న నేపథ్యంలో ఎరువులు, యూరియా, విత్తనాల సరఫరా పై స్పష్టమైన మార్గనిర్దేశం లేకపోవడం రైతులను కలవరపెడుతోంది. సంఘ సిబ్బందికి దిశానిర్దేశం చేసే వారులేరని వారు అంటున్నారు. రుణాల మంజూరు, రికవరీ ప్రక్రియలు మందగించాయని సభ్య రైతులు పేర్కొంటున్నారు. దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలపై సమీక్షలు జరగడం లేదని తెలిపారు. ఎన్నికలు నిర్వహించాలని రైతులు కోరుతున్నప్పటికి, నామినేషన్ విధానం ద్వారా పాలకవర్గాలను నియమించే అవకాశం ఉందన్న ప్రచారం సాగుతోంది. ఆంధ్రప్రదేశ్ తరహాలో సింగిల్ విండోలకు నామినేటెడ్ బోర్డులు ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తున్నదనే చర్చ ఉంది. అయితే ఎన్నికలు లేకుండా నియామకాలు చేస్తే న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు సూచిస్తున్నారు.

## రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు విద్యార్థి ఎంపిక

**సూర్య చొప్పదండి**



ఈనెల 13 వ నుండి మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల జరిగే ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి క్రికెట్ అండర్ 17 ఇయర్స్ విభాగంలో పాల్గొనే ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాలుర జట్టుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) చొప్పదండి విద్యార్థి జి రామ్ చరణ్ 10వ తరగతి ఎంపికైనాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి తెలిపారు. జనవరిలో సిరిసిల్లలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలో ప్రతిభ కనబరిచి కరీంనగర్ ఉమ్మడి జిల్లా జట్టు కు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటున్న విద్యార్థిని,శిక్షణ ఇచ్చిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కె. కృష్ణ ను అభినందిస్తూ ఈ పాఠశాలలో విద్యార్థులకు వివిధ క్రీడాంశాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం, ,విద్యార్థులు రాష్ట్ర స్థాయికి వెళ్తున్న జి రామ్ చరణ్ ను అభినందించారు.

## మిస్సింగ్ కేసును ఛేదించిన కరీంనగర్ రూరల్ పోలీసులు

**-కరీంనగర్ రూరల్ పోలీసుల ఆధునిక సాంకేతికతతో మిస్సింగ్ వ్యక్తి గుర్తింపు**

**సూర్య కొత్తపల్లి / కరీంనగర్ రూరల్**




కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత కొన్ని రోజుల క్రితం మిస్సింగ్ అయిన వ్యక్తిని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో విజయవంతంగా గుర్తించినట్లు తెలియజేయడమైనది. కుటుంబ కలహాలతో మనస్థాపానికి లోనై , మిస్సింగ్ వ్యక్తి వేల్పుల తిరుపతి, తండ్రి: మల్లయ్యా, వయస్సు: 27 సంవత్సరాలు, కులం: యాదవ, నివా సం: దుర్షేడ్ గ్రామం స్వచ్ఛందంగా వెళ్లిపోయి కనిపించకుండా పోయాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టి నిరంతరంగా సి సి కెమెరాల ఫుటేజ్ మరియు ఆధునిక సాంకేతికతతో మిస్సింగ్ వ్యక్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని తిరుమలలో ఉన్నట్లు గుర్తించడమైనది. వెంటనే బంధువులకు సమాచారం ఇవ్వగా వారు తిరుమల కి వెళ్లి మిస్సింగ్ వ్యక్తి నీ తీసుకొని రావడం అయినది, అని కరీంనగర్ రూరల్ సీఐ ఎ. నిరంజన్ రెడ్డి, తెలిపారు.

## కౌంటింగ్ కు సర్వం సిద్ధం

**సూర్య చొప్పదండి**




పురపాలక సంఘం ఎన్నికలలో నిలిచిన అభ్యర్థుల భవితవ్యం రేపు తేలనుంది అధికారులు కౌంటింగ్ కు సర్వం సిద్ధం చేశారు..పట్టణంలోని డిగ్రీ కళాశాల భవనంలో స్ట్రాంగ్ రూమ్ లో బ్యాలెట్ బాక్స్ లను భద్రపరిచారు శుక్రవారం ఉదయం 8 గంటల నుండి కౌంటింగ్ ను ప్రారంభిస్తారు కౌంటింగ్ చేయడం కోసం ఒక హాలును ఏర్పాటు చేసి 14 టేబుల్ లను వేశారు కౌంటింగ్లో మొదటి రౌండ్ లోనే ఫలితాలు విడుదల అవుతాయి కౌంటింగ్ సూపర్వైజర్లుగా కౌంటింగ్ సూపర్వైజర్లగా 14 మందిని నియామకం చేయగా కౌంటింగ్ అసిస్టెంట్లుగా 28 మందిని నియామకం చేశారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు చైర్మన్ ఎన్నికను ఈనెల 16న చేపట్టనున్నారు

## ఆర్థిక అక్షరాస్యత తోనే గ్రామీణుల అభివృద్ధి

**-సర్పంచ్ పరుశురాములు**

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండలంలోని గద్దపాక గ్రామంలో ఆర్బీఐ వారోత్సవాల సందర్భంగా ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. కేడిసిసి బ్యాంకు ఆధ్వర్యంలో ఖాతాదారులు, గ్రామ ప్రజలకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. సదస్సుకు హాజరైన గ్రామ సర్పంచ్ కొయ్యడ పరుశు రాములు మాట్లాడుతూ గ్రామీణులు కేడిసిసి బ్యాంకు సేవలను వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. సెల్ఫోన్కు వచ్చే ఓటీపీలు, సందేశాలను ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. బ్యాంకు నిబంధనల ప్రకారం ఖాతాదారులు వ్యవహరించి సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. సైబర్ నేరాల పై అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి సమస్యలు ఎదురైన వెంటనే 1930 హెల్ప్లైన్కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ సదస్సులో గద్దపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ తిరుపతి రెడ్డి, కేశవపట్నం కేడిసిసి బ్యాంకు మేనేజర్ గౌతమి, ఎఫ్ఎల్సీ లింగమూర్తి, సిఎఫ్ఎల్ కౌన్సిలర్ కిషోర్ తో పాటు గ్రామ ప్రజలు, ఖాతాదారులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాల రద్దు డిమాండ్తో సార్వత్రిక సమ్మె విజయవంతం

**సూర్య, శంకరపట్నం**




కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మె గురువారం శంకరపట్నం మండల కేంద్రంలో విజయవంతంగా జరిగింది. మానకొండూరు నియోజకవర్గ పరిధిలోని మండల కేంద్రంలో కార్మికులు, కర్షకులు, అంగన్ వాడి సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు.మండలంలోని కేశవపట్నంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి జాతీయ రహదారి పై భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్మిక చట్టాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిఐటియు సహా వివిధ కార్మిక, రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో కార్మికులు, కర్షకులు, మహిళా సిబ్బంది హాజరై సమ్మెకు మద్దతు తెలిపారు.

## అంగరంగ వైభవంగా అంబటి మల్లన్న పట్నాలు

**సూర్య ఎండపల్లి**



అంబటి మల్లన్న పట్నాలు ఎండపల్లి మండలం లోని మారేడు పల్లి గ్రామంలో గురువారం అంగరంగ వైభవంగా మల్లన్న పట్నాలు జాతర కొనసాగుతున్నది స్వామివారి ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి,ని నాయకులను సర్పంచ్ బాలసాని శారద మల్లేశం ఘన స్వాగతం పలికారు. ఒగ్గు కళాకారుల మధ్య పూజా కార్యక్రమం నిర్వహించారు. అలాగే జాతర సందర్భంగా ఆలయ ఆవరణలో గ్రామ సర్పంచ్ బాలసాని శారద మల్లేశం గౌడ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ వాతావరణమంతా పసుపు బండారితో, ఒగ్గు పూజారుల డమరుక నాదాలతో, స్వామివారికి బోనాలతో అంగరంగ వైభవంగా జాతర కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో సర్పంచులు, సంగ రమేష్, జి రెడ్డి మహేందర్ రెడ్డి, బెడ్డల ప్రవీణ్, కొడిపెల్లి కొమురమ్మ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ డైరెక్టర్ పోలో జి శ్రీనివాస్, పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉపన్యాస పోటీలు

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలం మైతాపూర్ ఉన్నత పాఠశాలలో సరోజినినాయుడు జన్మ దినం పురస్కరించుకొని ఆంగ్ల భాష దినోత్సవాన్ని గురువా రం జరుపుకొన్నారు. సరోజిని నాయుడు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఆంగ్ల ఉపాధ్యాయులు కొండూరి రజనీకాంత్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ముక్కాల మోహన్ రెడ్డి, వేముల మధు, కల్వకోట కార్తీక్, వేముగంటి గిరిధర్, అంతడుపుల గంగారాజం, సిద్దె గంగారాజం,రాపర్తి నర్సయ్య లు పాల్గొన్నారు.

## కుల బహిష్కరణకు గురైన వ్యక్తి మృతి

**-అంత్యక్రియలకు సాయమందించని కులస్థులు**

**- పాడే మోసిన కుటుంబ సభ్యులు**

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కందెనకుంటలో కుల బహిష్కరణకు గురైన ఎదుల రాజేశం అనే వ్యక్తి గురువారం మృతి చెందాడు. ఆ కుటుంబాన్ని కుల బహిష్కరణ చేయడంతో అంత్యక్రియల్లో పాడె మోయడానికి గ్రామస్థులు ముందుకు రాలెదు. గ్రామస్తులను, దూరపు చుట్టాలను పాడె మోయకూడదని శాసించారు. కుటుంబ సభ్యులు కాళ్లు మొక్కుతామని వేడుకున్నా కనికరించలేదు. అతని మృతదేహాన్ని ముట్టుకునేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో భార్య, అక్కలు, సొంత కుటుంబ సభ్యులు పాడె మోసి అంత్యక్రియలు నిర్వహించారు. అయితే గ్రామాల్లో కులపెద్దల అమానవీయ ఘటనల పట్ల జిల్లా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు

## - డివిజనల్ పంచాయతి అధికారి దేవకీ దేవి

**సూర్య-ఎలిగేడు**

ఎలిగేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో భాస్కర్ రావు ఆధ్వర్యంలో ఎలిగేడు, జూలపల్లి మండలాల పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డివిజనల్ పంచాయతి అధికారి దేవకీ దేవి హాజరై పలు కీలక అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో (డీసీబీ) వసూళ్లపై ప్రత్యేకంగా చర్చించి గ్రామాల వారీగా పెండింగ్ పన్నులను తక్షణమే వసూలు చేసి (100) శాతం లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. ట్రేడ్ లైసెన్స్‌ల రిన్యువల్ ప్రక్రియను వేగవంతం చేసి గ్రామ పంచాయతీల ఆదాయాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై సమీక్ష నిర్వహించి, మంజూరైన నిధులను ప్రాధాన్యతా క్రమంలో



ఖర్చు చేసి అభివృద్ధి పనులను సమయానికి పూర్తి చేయాలని తెలిపారు. నిధుల వినియోగంలో పారదర్శకత పాటిస్తూ సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో పరిశుభ్రత మరియు పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. శానిటేషన్ పనులను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని, చెత్త వర్గీకరణ కోసం ఏర్పాటు చేసిన సెగ్రిగేషన్ షెడ్లను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలకు నిరంతరం నీరు పోసి సంరక్షించాలని, (ఈజీఎస్) కింద నర్సరీలను సక్రమంగా నిర్వహిస్తూ లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. గతంలో జరిగిన గ్రామ పంచాయతీ ఇన్‌స్పెక్షన్లలో సూచించిన రిమార్క్‌ను పీఎస్ యాప్‌లో వెంటనే పరిష్కరించి అప్‌డేట్ చేయాలని తెలిపారు. గ్రామ పంచాయతీ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించి తనిఖీలకు సిద్ధంగా ఉంచాలని సూచించారు. వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో తాగునీటి సరఫరా, మోటార్ల మరమ్మతులు, నీటి నిల్వ సదుపాయాలు తదితర అంశాలపై సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పై పేర్కొన్న పనులన్నింటినీ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు డివిజనల్ పంచాయతి అధికారి దేవకీ దేవి తగు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఎలిగేడు, జూలపల్లి ఎంపీఓలు బేరీ కిరణ్, శేషయ్య సూరి, ఇరు మండలాల పంచాయతీ కార్యదర్శులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆర్జీ-2, ఆర్జీ-3, ఏపిఎ డివిజన్‌లలో "సమ్మె" సక్సెస్

**సూర్య, సెంటినరీ కాలనీ**



కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల కొరకు దేశవ్యాప్తంగా తలపెట్టిన ఒకరోజు సార్వత్రిక సమ్మె ఆర్జీ-2, ఆర్జీ-3, ఏపిఎ డివిజన్ లలో సక్సెస్ అయింది. ఉద్యోగులు,కాంట్రాక్టు కార్మికులు, ఓబీ కార్మికులు విధులకు హాజరు కాకుండా సమ్మె లో పాల్గొన్నారు. ఉద్యోగులు సమ్మెలో పాల్గొనడం వలన సింగరేణి సంస్థకు భారీగా బొగ్గు ఉత్పత్తికి నష్టం వాటిల్లింది. భారీ యంత్రాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మకూడదని, బొగ్గు బ్లాకులను సింగరేణికే ఇవ్వాలని, కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి మొండి వైఖరికి వ్యతిరేకంగా గనుల మీద యూనియన్ నాయకులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, ఏఐటియుసి యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవిరావు, ఐఎన్టియుసి ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఎమ్. ఆర్ సి రెడ్డి, జిగురు రవీందర్, సీఐటీయు బ్రాంచ్ సెక్రటరీ కొమురయ్య, టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగేల్లి సాంబయ్య, సిపిఐ మండల కార్యదర్శి జూపాక రాంచందర్, ఐఎఫ్టీయూ ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న, నాయకులు ఇప్ప గంగాధర్, ఎల్లంకి రామారావు, బత్తుల రమేష్, బి.అశోక్, పింగిలి సంపత్ రెడ్డి, గిటుకు శ్రీనివాస్, శ్రీకాంత్ రావు, డిటిరావు, పూర్ణాకర్, సల్ల శేఖర్, సంజీవ్, ప్రవీణ్ రెడ్డి, రామచంద్రరావు, రామ్ రెడ్డి, టి.ఆనంద్, రాజన్న, గోపాల్, ఇస్మాయిల్, బుర్ర తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సిఅండ్ఎండికి పుష్పగుచ్ఛము అందచేసిన ఈడి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి కాలరీస్ కంపెనీ లిమి టెడ్ నూతన చైర్మన్ అండ్ మేనేజిం గ్ డైరెక్టర్‌గా నియమితులైన డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్‌కి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) & చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బదావత్ వెంకన్న జాదవ్ పుష్పగుచ్ఛం అందజేసి శుభా కాంక్షలు తెలియజేశారు.

## బాధ్యతలు స్వీకరించిన సిఅండ్ఎండి డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి నూతన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో బాధ్యతలు స్వీకరించారు. నూతన సి అండ్ ఎండి డాక్టర్ జ్యోతి బుద్ధి ప్రకాష్‌కు అధికారులు పుష్పగుచ్ఛాన్ని అందజేసి ఘన స్వాగతం పలికారు.

# నర్సింగాపూర్ హరి హర క్షేత్రంలో వైభవంగా మహా శివరాత్రి ఉత్సవాలు

**సూర్య, వీణవంక:**

అధ్యాత్మికతకు నిలయమైన నర్సింగాపూర్ హరి హర క్షేత్రం మహా శివరాత్రి పర్వదినోత్సవాలకు సిద్ధమైంది. ఈ నెల 15 (ఆదివారం) నుండి 16 (సోమవారం) వరకు రెండు రోజుల పాటు అత్యంత వైభవంగా ఈ వేడుకలు నిర్వహించనున్నట్లు దేవస్థానం క్షేత్ర పాలకమండలి ప్రకటించింది. ఈ ఏడాది శివరాత్రి ప్రత్యేకత ఏమిటంటే ఒకే వేదికపై శివ-కేశవుల (శ్రీ ఉమామహేశ్వర స్వామి, శ్రీ యోగ నారసింహస్వామి) కల్యాణ మహోత్సవం జరగనుండటం విశేషం. ఫిబ్రవరి 15, ఆదివారం (మహాశివ రాత్రి) ఉదయం 6 - 7 గర్భాలయంలో శాస్త్రోక్తంగా రుద్రాభిషేకం, ఉదయం 8 - మధ్యాహ్నం 12.30 భక్తులచే సామూహిక రుద్రాభిషేక



పూజలు, సాయంత్రం 5న గ్రామంలో సంప్రదాయబద్ధంగా బండ్లు తిరుగుట, సాయంత్రం 6.30 ఎదుర్కోలు ఉత్సవం రాత్రి 8 అత్యంత వేడుకగా శ్రీ ఉమామహేశ్వర, శ్రీ యోగ నారసింహస్వామి వార్ల "హరి హర" కల్యాణ మహోత్సవం, రాత్రి 11 కల్యాణం అనంతరం పల్లకి సేవ, ఆలయ ప్రవేశం రాత్రి 12 లింగోద్భవ కాలంలో భక్తులందరికి గర్భాలయంలోని శివలింగం పై 'ఏకబిల్వం' సమర్పించే అరుదైన అవకాశం, ఫిబ్రవరి 16 సోమవారం ఉదయం 7 స్వామివారికి అన్నపూజ, ఉదయం 9 నుండి భక్తులకు అన్నప్రసాద వితరణ, క్షేత్ర ఆచారం ప్రకారం మహాశివరాత్రి పర్వదినాన కోడెను కట్టుట, శావతీయుట, గండ దీపం వెలిగించుట వంటి మొక్కుబడులు విశేషంగా నిర్వహించబడతాయని తెలిపారు. ఈ మహోత్కార్యక్రమంలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని, హరి-హరుల కృపకు పాత్రులు కావాలని దేవస్థానం పాలకమండలి, భక్త బృందం కోరుతున్నారు.

## ఓసిల మహా ధర్నాకు మద్దతివ్వండని మాజీ మంత్రికి వినతి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఓసిల న్యాయమైన డిమాండ్ల సాధనకు ఈనెల 23న డిల్లీలో జాతీయ స్థాయి ఓసిల మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు తెలిపారు. ఈ మేరకు డిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించ తలపెట్టిన జాతీయ స్థాయి ఓసిల మహా ధర్నాకు మద్దతు తెలపాలని గురువారం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డిని ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు కోరుతూ జగిత్యాలలో ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ అగ్రవర్ణాల్లోని ఆర్థికంగావెనుక బడి ఉన్నవారు రిజర్వేషన్ల లేమి కారణంగా అటు సంక్షేమ పథకాలఫలాలు ఇటు రాజకీయ పదవులు పొందలేక పోతున్నారని అన్నారు. ఓటు బ్యాంక్ రాజకీయాలతో మున్సిపల్ వార్డు రిజర్వేషన్లలో ఓసిలకు తీవ్ర అన్యాయం జరిగి అవకాశాలు కోల్పోయారని మండిపడ్డారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పటిష్టంగా అమలు చేసేందుకు జాతీయ ఈడబ్ల్యూఎస్ కమిషన్ను ఏర్పాటు చేయాలని రామారావు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఓసి జేఏసీ జగిత్యాల జిల్లా కన్వీనర్ మహంకాళి రాజన్న పాల్గొన్నారు.

## సుల్తాన్‌పూర్‌లో ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో

**సూర్య-ఎలిగేడు**



ఎలిగేడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి భాస్కర్ రావు గురువారం సుల్తాన్‌పూర్ గ్రామాన్ని సందర్శించి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.గ్రామంలో జరుగుతున్న పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించిన ఆయన, కూలీలతో మాట్లాడి పనుల నాణ్యత, హాజరు నమోదు, వేతనాల చెల్లింపుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులు నిబంధనలకు అనుగుణంగా, నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ సమయానికి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాభివృద్ధికి లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. పనుల్లో పారదర్శకత, సమర్థత ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివ, ఫీల్డ్ అసిస్టెంట్ అంజయ్య సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## వార్డు సభ్యులకు గౌరవ వేతనం ఇవ్వాలి

**- వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్**

**సూర్య కొత్తపల్లి**



తెలంగాణ రాష్ట్రంలో వార్డు సభ్యులకు గౌరవ వేతనం ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలలో వార్డు సభ్యులు నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నారని వార్డు సభ్యుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం గౌరవ వేతనం నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర కోశాధికారి బత్తిని అనిల్ గౌడ్, రాష్ట్ర నాయకులు శ్రీకాంత్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఏఈకి వినతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం పేరపల్లి గ్రామంలో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ట్రాన్స్కో ఏఈ కి సర్పంచ్ బొంగోని సదయ్య వినతి పత్రం అందజేశారు. పేరపల్లి గ్రామంలోని లోఓల్టేజ్, ట్రాన్స్‌ఫార్మర్లు, రైతుల వ్యవసాయ బావుల లూజ్ పోల్స్, లో వోల్టేజ్ విద్యుత్ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ట్రాన్స్కో ఏఈ స్పందించి గ్రామంలో నెలకొన్న ప్రతి విద్యుత్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

సూర్య
www.suryaa.com



# ఎలక్ట్రిసిటీ అమెండ్మెంట్ బిల్ 2025 పై జగిత్యాల విద్యుత్ ఉద్యోగుల నిరసన

**సూర్య జగిత్యాల**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న ఎలక్ట్రిసిటీ అమెండ్మెంట్ బిల్ 2025 కు వ్యతిరేకంగా జాతీయ విద్యుత్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి పిలుపు మేరకు టి జి పి ఇ జేఏసీ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా విద్యుత్ కార్యాలయం ఆవరణలో భోజనం విరామ సమయంలో విద్యుత్ ఉద్యోగులు భారీ ఎత్తున నిరసన చేపట్టారు. ఈ నిరసన లొ భాగంగా జేఏసి నాయకులు మాట్లాడుతూ విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణను వెంటనే నిలిపి వేయాలని, ప్రైవేటీకరణతో ప్రస్తుతం ఉన్న ఉద్యోగులకు తీవ్రమయిన అన్యాయం జరగడమే కాకుండ నిరుద్యోగులకి ప్రభుత్వ కొలువులు రావని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకి, సామాన్య ప్రజలకి విద్యుత్ చార్జీలు ప్రతి సంవత్సరం




ఏప్రిల్ లో పెరుగుతాయని, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న అన్ని సబ్సిడీలను క్రమ క్రమంగా ఎత్తి వేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 150 సంవత్సరాలు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలని రద్దు చేసి నూతన 4 చట్టాలను అమలు చేసిందని దీనివల్ల కార్మికులకి తీరని అన్యాయం జరుగుతుందని చెప్పారు, ఈ నూతన కార్మిక వ్యతిరేక చట్టాల ద్వారా కార్మికులకు ఉద్యోగ భద్రత ఉండదని, పనిభారం తీవ్రంగా పెరుగుతుందని, కార్మికుల సమస్యల పట్ల సంఘాలు గళమెత్తే అవకాశం కోల్పోతామని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేసేంతవరకు వరకు తమ నిరసనలు ఆగవని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో ఎస్ ఈ సుదర్శనం, డి ఈ లు అంజయ్య, గంగారాం, మదసూదన్, గోపి కృష్ణ, ఎస్ ఎ ఓ శ్రీనివాస్, జేఏసి నాయకులు చేరాలు, ఆర్ముల్ల ప్రసాద్, రాంజీ, వరుణ్, జవహర్లాల్ నాయక్, సతీష్, ప్రవీణ్, ఆంజనేయులు, రహీమ్, అశోక్ రెడ్డి, భూమయ్య, అభీద్, అజీజు , పలు సంఘాల నాయకులు, విద్యుత్ ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# శాతవాహన డిగ్రీ ఫలితాలలో వాణినికేతన్ విధ్యార్థుల ప్రతిభ

**సూర్య కొత్తపల్లి కరీంనగర్ రూరల్ ;**

శాతవాహన విశ్వ విద్యాలయము ఇటీవల విడుదల చేసిన డిగ్రీ 3వ,5వ సెమిస్టర్ ఫలితాలలో కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. 5వ సెమిస్టర్ లో బి.కామ్ లో జోప్తల రష్మిత,బండారి రాజేశ్వరి,కలశల కావేరి,తుమ్మ సౌమ్య ,లైఫ్ సైన్స్ లో అఫ్రీన్, కల్యాణ్,మానస.అర్చన,రుచిత,లావణ్య, స్టాటిస్టిక్స్ లో పూజ 85% మార్కులు పైగా సాధించారు.బి.ఏ లో పబ్బ అక్షయ,అరవింద్ ప్రతిభ కనబరిచారు.3వ సెమిస్టర్ బి.కామ్ లో లిడ్ల అజయ్, జయదీప్, నిరజాఅంజలి, స్రవంతి,అమృత,లక్ష్మి, రేణుక 85% పైగా మార్కులు సాధించారు.లైఫ్ సైన్స్ లో ఐశ్వర్యా,విష్ణుప్రియ,నిఖిత. మాత్స్ లో అఖిల ,అనూష , సాకృతి ,శివకుమార్ 80% మార్కులు సాధించారు.పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విధ్యార్థులను కళాశాల సెక్రెటరీ ఐ. దీపిక గారు,ప్రిన్సిపల్ డి.వేణుగోపాల్ రెడ్డి ,ఏ.ఓ వి. శ్రీకాంత్ మరియు అధ్యాపక బృందం అభినంధించారు.ముందు ముందు ఇంకా చక్కటి ఫలితాలు సాధించాలి ఆశీర్వధించారు.

# దేశవ్యాప్త సమ్మె ఎల్లారెడ్డి కేంద్రంలో విజయవంతం..!

**సూర్య ఎల్లారెడ్డి**

మున్సిపల్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో దేశ వ్యాప్త సమ్మెలు భాగంగా గురువారం అంగన్ వాడి ,ఆశ కార్యకర్తలు , మున్సిపల్ కార్మికులు నిరసన తెలిపారు ఈ సమ్మె ను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా నాయకులు మోతి రామ్ నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి ప్రజల నడ్డి విరిస్తుందని అన్నారు కార్మికుల కోసం నాలుగు లేబర్ కోడ్. రైతుల కోసం మూడు నల్ల చట్టాలు. కూలీల కోసం ఉపాధి హామీ చట్టాన్ని పేరు మార్చి బడ్జెట్



తగ్గించి ఉసురు పోసుకుంటుందని అన్నారు ఉద్యోగులకు కార్మికులకు ప్రజలకు బికారి గా చేయాలని అంబానీలకు ఆదానిలకు. దేశ సంపద మొత్తం అంటగట్టిందని అన్నారు రాబోయే కాలంలో మన వ్యవసాయాన్ని కాపాడుకోవాలి మన ఉద్యోగాన్ని కాపాడుకోవాలి మన చట్టాలను కాపాడుకోవాలి మన పిల్లల భవిష్యత్తును కాపాడుకోవడం కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి డివిజన్ నాయకులు దేవకరణ, పద్మ ,సుమిత్ర ,హాసీనా, నిర్మల ,సునంద ,ఆశా వర్కర్ నాయకులు మంజుల, సాయవ,. మున్సిపల్ నాయకులు ఎస్ వెంకట్, పి సాయిలు, ఏం ప్రదీప్, శేఖర్ ,మల్లేశం ,మహేందర్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ పట్టణ ప్రాంతాల యువతకు వేదిక సీఎం కప్









**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లా స్థాయి చీఫ్ మినిస్టర్స్ కప్--2025 (2వ ఎడిషన్) ఘనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కామారెడ్డి జిల్లా స్థాయి చీఫ్ మినిస్టర్స్ కప్--2025 టోర్నమెంట్ల 2వ ఎడిషన్ గురువారం ఇందిరాగాంధీ స్టేడియంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , అదనపు కలెక్టర్ విక్టర్ లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడలు యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. చీఫ్ మినిస్టర్స్ కప్ వంటి పోటీలు గ్రామీణ పట్టణ ప్రాంతాల యువతకు తమ ప్రతిభను చాటుకునే వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతిభావంతులైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించి, జిల్లాకు కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, క్రీడాకారులు అందుబాటులో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా వివిధ క్రీడా విభాగాల్లో ఈ పోటీలు నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు..ఈ సందర్భంగా ఈ క్రీడా పోటీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ మొదటగా కబడ్డీ ఆడుతూ పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో క్రీడా అధికారులు వెంకటేశ్వర్లు గౌడ్, ఆర్డిఓ వీణ, తహసిల్దార్ జనార్ధన్, పిడి మెప్మ , కోచ్,లు, క్రీడాకారులు , తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కళాశాలలో ఉన్న అన్ని వసతులను ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలి

**-యూనివర్సిటీ ప్రొఫెసర్ సంపత్ కుమార్**

**-అంగరంగ వైభవంగా వశిష్ట విద్యాసంస్థల వార్షికోత్సవ సంబరాలు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జిల్లా కేంద్రంలోని లక్ష్మీదేవి గార్డెన్లో నేడు వశిష్ట విద్యాసంస్థల 23వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ యూనివర్సిటీ పరీక్షల విభాగం అధిపతి ప్రొఫెసర్ సంపత్ కుమార్ పాల్గొని విద్యార్థులు చక్కగా చదువుకొని, కళాశాలలో ఉన్న అన్ని సదుపాయాలను ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలను నిర్వహించాలని ఆకాంక్షించారు. కళాశాలల సీఈవో ఆర్. హరిస్మరన్ రెడ్డి మాట్లాడుతూ విద్యతోపాటు నైపుణ్యాలు నేర్చుకొని చక్కటి ఉద్యోగాలను సాధించాలని కోరారు. విద్యార్థులు రకరకాల సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని ఆట , పాటలతో అలరించారు. కళాశాల నిర్వహించిన సాంస్కృతిక మరియు బాటలు పోటీలలో విజయాలు సాధించిన విద్యార్థులకు,కళాశాల టాపర్లకు బహుమతుల ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాలల డైరెక్టర్లు ఏ. జనార్ధన్ రెడ్డి, బి. బాలాజీ రావు, I. రాజేశ్వరరావు, K. శ్రీనివాస్, బి శేషారావు, వశిష్ట డిగ్రీ &PG కళాశాలల ప్రిన్సిపల్ Dr. A. అనిల్ రెడ్డి, వశిష్ట జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎం. రాజు, ఉపాధ్యాయులు మరి విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి గ్రామ కమిటీల ఏర్పాటు కు కృషి చేస్తా

**సూర్య నాగిరెడ్డిపేట్**



తెలంగాణ జాగృతి పార్టీ వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో జాగృతి పార్టీ కమిటీలను ఏర్పాటుచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని జాగృతి పార్టీ మండల అధ్యక్షుడు ఉమ్మన్న గారి సుభాన్ రెడ్డి అన్నారు. తెలంగాణ జాగృతి పార్టీ మండల అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొట్టమొదటిసారిగా గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే జూన్ రెండవ తేదీలోపు జాగృతి పార్టీ నూతన పేరును వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించి, పార్టీ కార్యకలాపాలను ముమ్మరం చేయనున్నట్లు ఆయన తెలిపారు. తనపై నమ్మకం ఉంచి తెలంగాణ జాగృతి పార్టీ మండల అధ్యక్షుడు పదవిలో నియమించినందుకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.తెలంగాణ జాగృతి పార్టీ కార్యకలాపాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మండల స్థాయిలో అన్ని గ్రామాల్లో కమిటీలను ఏర్పాటు చేసి పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి పార్టీ సీనియర్ నాయకుడు బాగారెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి ఖలీల్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు జాకీర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎల్లమ్మల శ్రీనివాస్, గోపాల్ పేట్ గ్రామ అధ్యక్షుడు సిద్ధి రాములు, నాయకులు మల్లారెడ్డి, సుదర్శన్ తదితరులున్నారు.

# మురికి తీయండి సారు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం అమీనాపూర్ గ్రామంలో మురికి కాలువలు అధ్వాన్నంగా మారాయి. ఒకటో వార్డులోని డ్రైనేజీ మురికి తీయక పోవడంతో కాలనీవాసులు రోగాల బారిన పడుతున్నట్లుగా తెలిపారు. దోమలు మరియు అంటూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని వాపోతున్నారు. గతంలో అధికారుల పాలనలో సమయానుకూలంగా డ్రైనేజీలను శుభ్రం చేసే వారని కానీ ఇప్పుడు నూతన పంచాయతీ పాలకవర్గం ఏర్పాటైన తర్వాత పట్టించుకోడే నాతోడే కరువైయ్యాడని వాపోతున్నారు. ఓట్ల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చని పాలకవర్గం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలాధికారులైన ఈ సమస్యలపై స్పందించి పరిష్కరించాలని కోరుతున్నారు.